

నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధి లోని దేశాయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కె.ఎం.నారాయణ మరియు కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఏ.మల్లేష్,ప్రధాన కార్యదర్శిగా పి.వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా జి.చెన్నయ్య,కార్యదర్శులుగా కే.రాజు,భీమయ్య,కృష్ణయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు డి,బీమయ్య, ప్రధాన కార్యదర్శిగా జి. వెంకట రాములు, ఉపాధ్యక్షులుగా కుంట కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులుగా నీలారెడ్డి, హనుమంతు రెడ్డి,లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ మొక్కల పరిశీలన



బాలానగర్ : నర్సరీలలో మొక్కలను ఎలా పెంచుతున్నారు మొక్కలకు నీరు సరిపోనందిస్తున్నారా అని మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు శనివారం మండల పరిధిలోని నెల బండ్ల తండా లో నర్సరీలో ఉన్న మొక్కలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సరీలో పెట్టిన ప్రతి గింజను మొలకెత్తించే బాధ్యత ఇక్కడ పనిచేసే వారిదేనని ఆయన అన్నారు. మొలకకు సరిపోను నీరా అందించాలని ఆయన సూచించారు ఇప్పటికే లక్షల మొక్కలు రోడ్ల ఇరు పక్కన బంజరు భూములలో నర్సరీలలో హరితహారం పలు ప్రాంతాలలో మొక్కలు నాటామని ఆయన అన్నారు .నాటిన ప్రతి మొక్క పెద్దది చేసే పంచాయతీ కార్మికులదేనని తోపాటు అందరూ సహకరించాలని వారన్నారు.

పెరుగుతున్న భూతాపం

- పగలు ఉక్కపోత...రాత్రి చలిమంటలు
- ఫిబ్రవరి ముగుస్తున్నా...తగ్గని చలి
- వాతావరణంలో వస్తున్న మార్పులు
- ఆరోగ్యం, పంటలపై ప్రభావం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. వర్షాకాలం, శీతాకాలం ఏదైనా... ప్రజలను గుక్కతిప్పుకోకుండా చేస్తున్నాయి. విరామం లేని వార్షాల వల్ల పంటలు దెబ్బతిన్నాయి. పత్తి వేరుశనగ, మక్క జొన్న వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి.వర్షాకాలం తగ్గి చలికాలం వచ్చింది. మునుపెప్పుడు లేనంతగా ఈసారి చలి తీవ్రత పెరిగింది. 12 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో అనేక మంది రోగాల బారిన పడ్డారు.ఫిబ్రవరి నెల పూర్తవుతున్నా...రాత్రిపూట చలి వీడటం లేదు. మంచు కురువడంతో పాటు రైతులు పంట పొలాలకు వెళ్లలేని స్థితి లేదు. ఒక వైపు రాత్రిపూట చలివీడటం లేదు మరోవైపు పగలు ఎండలు దంచి కొడుతున్నాయి. గతంలో ఇటువంటి పరిస్థితులు చూడలేదని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



మారుతున్న వాతావరణంతో అనేక దుష్పరిణామాలు

వాతావరణంలో జరుగుతున్న మార్పుల వల్ల భూతాపం పెరిగిపోతుంది.దీంతో ప్రజలపై భారం పడుతోంది. సాగు చేసిన పంటలకు అంతుచిక్కని వైరస్‌తో దిగుబడి తగ్గుతోంది. మక్క, వేరుశనగతో పాటు తాజాగా మామిడి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల పూత రాలేదు. వచ్చిన పూత నల్లతామర వల్ల నష్టం జరిగింది. ఉమ్మడి జిల్లాలో 95 శాతం తోటలు పూత రాలేదు. చింతచెట్ల కాత తగ్గింది. మనుషుల మీద తీవ్ర ప్రభావం పడుతోంది. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వాడకం వల్ల ఈ పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాలో ఉన్న పరిశ్రమల నుంచి వెలుడే కాలుష్యం వల్ల వాతావరణంలో మార్పులు వస్తున్నాయి. ముందు వాతావరణంలో వస్తున్న మార్పులు తగ్గించి స్వచ్ఛ వాతావరణం కల్పించాలి. అప్పుడే మనుషుల ఆరోగ్యంతో పాటు సాగు భూములు పచ్చగా ఉండి దిగుబడి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు కాలుష్య కంపెనీలు, ప్లాస్టిక్ నిషేదం వంటి చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరారు.

చలికాలం ముగిసి ఫిబ్రవరి వస్తున్నా...ఇంకా చలిమంటలు తగ్గకపోవడంతో జిల్లా ప్రజలు బేంబేలెత్తిపోతున్నారు. రాత్రిపూట చలి పగలు ఉష్ణోగ్రతలతో జిల్లా ప్రజలు ఉక్కిరిబిక్కిరవౌతున్నారు. ముఖ్యంగా ఉదయం మంచు కురుస్తుండటంతో వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నాయి. వేసవి ప్రారంబంలోనే ఎండలు తీవ్రంగా ఉన్నాయి. ముఖ్యంగా వాతావరణ పరిస్థితుల వల్ల ప్రజల ఆరోగ్యాలతో పాటు పంటపొలాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. అనేక మంది రోగస్తులుగా మారి ఆస్పత్రుల పాలౌతుంటే సాగులో దిగుబడి తగ్గి రైతులకు భారంగా మారిందని రైతులు తెలిపారు.

కాలుష్యం పై దృష్టి సారించాలి

మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక కంపెనీలు కాలుష్యాన్ని వెదజల్లు తున్నాయి. ఇవి ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో అనేక రోగాలు వస్తున్నాయి. పంటలు ఎండి పోతు న్నాయి. భూతాపం పెరిగిపోతుంది. పోలెపల్లి సెజ్‌లో ముందు కాలుష్య చర్యలు చేపట్టాలి.

ఎ. రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

మైనర్లు యాక్సిడెంట్ చేస్తే తల్లిదండ్రులు జైలుకు

- తాగి నడిపితే మొదటి కౌన్సిలింగ్ రెండు జైలు
- జిల్లా ఎస్పీ కే నరసింహ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వాహనాలను వ్యక్తులు మందు తాగి నడిపితే మొదటిసారి కౌన్సిలింగ్ ఇస్తాం రెండోసారి జైలుకు పంపిస్తామని జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో వాహన యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎంతో ఉపయోగపడతాయని తప్పులు చేస్తే ప్రాణాలు తీస్తాయని గుర్తు చేశారు. డ్రైవర్లు మందు తాగి డ్రైవింగ్ చేస్తూ దొరికితే మొదటిసారి కౌన్సిలింగ్ ఇస్తామని రెండోసారి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారు మాత్రమే వాహనాలు నడపాలని గుర్తు చేశారు. మైనర్లు రోడ్డుపైకి వచ్చి యాక్సిడెంట్లు ఎవరైనా చనిపోతే తల్లిదండ్రులపై కేసులు పెట్టి జైలుకి పంపిస్తామని తెలిపారు. ప్రైవేటు యజమానుల వాహనాలైన వదలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రతిరోజు చట్టాలు పనితీరుపై వివిధ రూపాలలో కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. జిల్లాలో వాహన యజమానులు డ్రైవర్లు వారి వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ ఇతరులను ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి, సిఐలు, వాహన యజమానులు పాల్గొన్నారు.

విదేశీ కరెన్సీ నోట్లతో బురిడీ కొట్టించిన నిందితుల రిమాండ్

నవ తెలంగాణ- జడ్చర్ల



విదేశీ కరెన్సీ ఉందని తక్కువ ధరకే ఇస్తామని 5లక్షల రూపాయలతో ఉదయించిన బంగ్లాదేశ్ కు చెందిన గ్యాంగ్ ను శనివారం జడ్చర్ల పోలీసులు రిమాండ్ కు తరలించారు .సిఐ రమేష్ బాబు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ఈనెల 5వ తేదీన జడ్చర్ల పట్టణంలో మహబూబ్‌నగర్ కు చెందిన యస్మిన్ సిరాజుద్దీన్ లకు బంగ్లాదేశ్ చెందిన రషీద్ ఖాన్ ముఠా 5లక్షల రూపాయల కు టోకరా వేసిందన్నారు. ఈ గ్యాంగ్ లో ప్రదాన నిందితులు అయిన రషీద్ ఖాన్, మహమ్మద్ సోహెల్ ఇద్దరు రోహింగ్యాలు హర్యానాకు చెందిన రహీం ఖాన్ మరో 5మంది తో కలసి విదేశీ కరెన్సీ తక్కువ ధరకు ఇస్తామని మోసాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. వీరు గత నెలలో మహబూబ్నగర్ కు చెందిన యాస్మిన్ ఆమె భర్త సిరాజుద్దీన్ లకు మహబూబ్నగర్లోని వీరన్న పేటలో కంటి అద్దాల షాపు ఉందని వారి వద్దకు నిందితులు తమ కంటి అద్దాల చెకప్ చేయించుకోవడానికి వెళ్ళినట్లు వెళ్లి వారితో మాట కలిపి తమ వద్ద దుబాయ్ కు చెందిన కరెన్సీ ధీరమ్ ఉన్నాయని మార్కెట్లో ఒక్క ధీరం ధర 2వేలకు పైగా ఉంటుందని తమ వద్ద పదివేల నోట్లు దుబాయ్ కరెన్సీ ఉన్నాయని దీని విలువ ఇండియన్ కరెన్సీలో 25 లక్షల విలువ ఉంటుందని దాన్ని మార్పిడి చేసి ఇవ్వాలని కోరినట్లు పేర్కొన్నారు. గతంలో దుబాయికి వెళ్లొచ్చిన సిరాజోద్దీన్ కు వాటి విలువ తెలియడంతో ఇద్దరి మధ్యలో 10 లక్షల రూపాయలకు బేరం కుదుర్చుకొని ఐదవ తేదీన తెల్లవారుజామున ఆరు గంటల సమయంలో జడ్చర్ల పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వీరన్న పేటకు చెందిన యాస్మిన్ సిరాజుద్దీన్ ముందస్తుగా తమ వద్ద తెచ్చుకున్న ఐదు లక్షల ఇండియన్ కరెన్సీని నిందితులకు ఇవ్వగా వారు దుబాయ్ కరెన్సీ రూపంలో తెచ్చిన పేపర్ బెండలను ఓ బ్యాగులో పెట్టి వారికి అప్పగించి అక్కడి నుంచి నిమిషాల వ్యవధిలో నిందితులు ఫరారయ్యారని తెలిపారు. బాధితులు బ్యాగు తెరిచి చూసేవరకు బ్యాగులో కాగితాల బెండలు ఉండడంతో తాము మోసపోయామని గమనించి జడ్చర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని తెలిపారు శనివారం జడ్చర్ల పట్టణంలోని న్యూ బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీల్లో అనుమానాస్పదంగా ఉన్న రషీద్ ఖాన్ సోహెల్ ఇమ్రాన్ ఖాన్ లను చెక్ చేయగా వారి వద్ద ఉన్న బ్యాగులో పేపర్ చుట్టి ఉన్న దుబాయ్ కరెన్సీ 2100 దొరికాయని దాని విలువ ఇండియన్ కరెన్సీలో 48 వేల రూపాయలు ఉంటుందని ఈ వ్యవహారంలో మొత్తం ఎనిమిది మంది గ్యాంగ్ ఉందని అందులో మహిళా కూడా ఉన్నట్టు తెలిపారు పరారీలో ఉందని నిందితులు రిపున్ అలియాస్ ఇమ్రాన్ ఖాన్, మహమ్మద్, ముస్తఫా, షోహగ్, మౌల అస్మ పరారీలో ఉన్నారని ఈ కేసు పది రోజుల ముందు నారాయణపేట లో కూడా చేశారని హన్వాడ లో ఉంటూ నారాయణపేట లో ఒకరి వద్ద మూడు లక్షల రూపాయలు తీసుకొని ఉడయించారని ఈ ఘటనపై కూడా కేసు నమోదు చేశామని వీరంతా బంగ్లాదేశ్ నుండి ఇండియాలోకి చొరబడ్డ రోహింగ్యాలని పశ్చిమబెంగాల్ కోల్కత్త ఢిల్లీలో నివాసం ఉంటారని అదుపులో తీసుకున్న ఎదుగుతుందని విచారణ చేపట్టగా ఫలాలుగా ఉన్నవారు ఢిల్లీ కర్ణాటకలో ఉంటున్నట్టు తెలిపారని త్వరలోనే వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని తెలిపారు ప్రజలు అప్పనంగా వచ్చే డబ్బులకు ఆశపడి మోసపోకూడదని సీఐ హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై లు వెంకటేశ్వర్లు, ఖాదర్,లెనిన్ లతో పాటు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పదికి పది మార్కులు తెచ్చుకోవాలి'



నవతెలంగాణ- మిడ్జిల్

పదవ తరగతిలో ప్రతి విద్యార్థి పరీక్ష సమయంలో అధ్యాపకులు చెప్పింది ఏకాగ్ర తతో వెంటే పదవ తరగతి పరీక్షలలో పదికి పది మార్కులు తెచ్చుకుంటారని మిడ్జిల్ జూని యర్ కళాశాల ప్రిన్సిపల్ వెంక టయ్య విద్యార్థులకు సూచించారు. శనివారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు వెల్జాల్ చర్ర్రధన జిల్లా ఉన్నంత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు మిడ్జిల్ కళాశాలలో చేరాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్య అనుభవానులైన అధ్యాపకులు చేత విద్యాబోధన ఉంటుందని తెలిపారు. ప్రతి విద్యార్థి కూడా వచ్చే సంవత్సరం ప్రభుత్వ కళాశాలలోనే చేరాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

అన్నం పెట్టే పరిశ్రమలను అడ్డుకునే కుట్రలు తగవు

- రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



జిల్లాలో వేలాదిమందికి అన్నం పెట్టే పరిశ్రమలను అడ్డుకునే కుట్రలు తగవని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఎగిరే దగ్గర ఉన్న ఈద్గాను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు దివిటిపల్లి వద్ద అమర్ రాజా సంస్థ ఏర్పాటు చేస్తున్న లిథియం గిగా సెల్ ఫ్యాక్టరీ దేశంలోనే మొట్ట మొద టిదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రూ.10 వేల కోట్లతో ఈ పరిశ్రమ వల్ల 10వేల మందికి ప్రత్యక్షంగా, వేలాది మందికి పరోక్షంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. దివిటిపల్లి సమీపంలో ఇప్పటికే ఐటీ పార్క్ నిర్మాణం పూర్తికావచ్చిందన్నారు. ఇప్పుడు లిథియం గిగా ఫ్యాక్టరీ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. జిల్లా నుంచి బతుకుదెరువు కోసం 14 లక్షల మంది వలసలు వెళ్లే పరిస్థితి ఉండేదన్నారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుతో వలస వెళ్లిన వారు తిరిగి రావడమే కాకుండా స్థానికంగా అనేకమందికి కూడా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కశ్మీర్ లో ఇటీవల కనుగొన్న లిథియం నిల్వలపై ప్రపంచమంతా ఎన్నో ఆశలు పెట్టుకుందని తెలిపారు. ఎలక్ట్రికల్ వాహనాలకు అవసరమైన బ్యాటరీలకు లిథియం గుండెకాయ లాంటిదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ-వాహనాల వల్ల ప్రపంచంలోని వాహన కాలుష్యాన్ని తరిమికొట్టే అవకాశం ఉందన్నారు. మన దివిటిపల్లి లిథియం గిగా ఫ్యాక్టరీలో తయారయ్యే లిథియం గిగా సెల్ బ్యాటరీలపై అందరి దృష్టి ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, కౌన్సిలర్ యాదమ్మ, పార్టీ నాయకులు హనుమంతు, అల్లి ఎల్లయ్య, శేఖర్, రాములు, హకీమ్, అజీజుల్లా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు కేంద్రం తీవ్ర అన్యాయం : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ : నిధుల కేటాయింపులో, అభివృద్ధి కార్యక్రమాల అమలులో తెలంగాణకు కేంద్రం తీవ్ర అన్యాయం చేస్తోందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం పట్టణంలోని పద్మావతి కాలనీలోని హిమాలయ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సమావేశాన్ని మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మన రాష్ట్రం కేంద్రానికి చెల్లించే పన్నులు ఇతర రాష్ట్రాలకు మళ్లించి మనకు మాత్రం రిక్తహస్తం చూపిస్తున్నారని మంత్రి తెలిపారు. వెనుకబడిన జిల్లాలో కరువును పారదోలేందుకు నిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా ఇవ్వలేదని, కనీసం ఒక్క పైసా కూడా కేటాయించలేదని కేంద్రం తీరును విమర్శించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ ప్రాంతంలో అభివృద్ధి ఎలా ఉందో ట్యాక్స్ ప్రాక్టీషనర్లకు ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. కేంద్రం తెలంగాణకు ఏ స్థాయిలో అన్యాయం చేస్తుందో ప్రజలంతా గుర్తించాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అధ్యక్షుడు నగేష్ రంగి, ప్రధాన సలహాదారు పివి సుబ్బారావు, శ్రీనివాస రావు పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభల పోస్టర్లు ఆవిష్కరణ



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సభావత్ చందర్ నాయక్ అన్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ గిరిజన సంఘం నిరంతరం పనిచేస్తూ రాజీలేని పోరాటాలు చేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మూడవ మహాసభలు 2023 మార్చి 1,2,3 తేదీలలో మిర్యాలగూడ(నల్గొండ జిల్లా)లో జరుగుతున్నాయి. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి ఎన్నిక చేయబడిన 1000 మంది ప్రతినిధులు, వివిధ రంగాల్లో కృషి చేస్తున్న మేధావులు, ఉద్యమకారులు హాజరు అవుతున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం అడ్వైజర్ దీప్లా నాయక్, ప్రశాంత్, భాస్కర్, చందు, భరత్, నందు పాల్గొన్నారు.

మోదీ అండలేకపోతే ఆదానికి అప్పులిస్తారా?

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



భారత ప్రధాని నరేంద్ర మోడీ అండా లేకపోతే బ్యాంకులు ఇతర సంస్థలు ఆదాని గ్రూప్ ఆఫ్ కంపెనీకి ఇన్ని అప్పులు ఎలా ఇస్తారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ ప్రశ్నించారు. శనివారం తెలంగాణ చౌరస్తాలో మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ధర్నా చేపట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విధానాలు పేదల కడుపులు కొట్టి కార్పొరేటులను బతికించే విధంగా ఉన్నాయని వారు ఆరోపించారు. 2014 ఏడాదికి ముందు ఎవరికి తెలువని ఆధాని గ్రూప్ ఆఫ్ కంపెనీ 8 సంవత్సరాలలో అప్పు 2,30,900కోట్లు ఎలా పెరిగాయని వారు ప్రశ్నించారు. రోజు రోజుకి పేదోడి ఆర్థిక వనరులు పతనం అవుతుంటే కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయల లాభాలు ఎలా ఆర్జిస్తున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆద్దాన్ని చేసిన అప్పు దేశంలోని 15 చిన్న రాష్ట్రల అప్పుతో సమానం. వారు అన్నారు.. ఇది అంత ప్రభుత్వ బ్యాంకుల నుండి తీసుకున్నదే. ఆదాని చెందిన కొన్ని కంపెనీలు రానున్న కాలంలో దివాల తీస్తాయని ప్రముఖ క్రెడిట్ రేటింగ్ సంస్థ ఫెచ్ హెచ్చరించింది. రైతులకు, చిరు వ్యాపారులకు, సామాన్యుడికి లక్ష రూపాయల లోన్ ఇవ్వటానికి సవాలక్ష కండిషన్లు పెట్టె బ్యాంకులు ఆదానికి మాత్రం ఇంత పెద్ద ఎత్తున అప్పులు ఇచ్చాయి. ఆదాని దివాళ తీస్తే ఇక ప్రభుత్వ బ్యాంకుల్లో ఉండే మన డబ్బులు ఇక గోవిందే...! ఇప్పటికే బ్యాంకింగ్ సేవల పేరు మీద అడ్డగోలు చార్జ్ లు వేస్తున్న బ్యాంకులు ఇంకా మన రక్తం పీలుస్తాయి ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింగారావు రాష్ట్ర నాయకులు కే గోపాల్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు చంద్రకాంత్, నల్లబెల్లి కురుమూర్తి ,దీప్లా నాయక్ జగన్, రాజ్ కుమార్, కడియాల మోహన్,సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లారెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

టీయూటీఎఫ్(తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి దేవన్న గారి మల్లారెడ్డి తెలంగాణ ఉద్యమంలో టీయూటీఎఫ్ కీలక పాత్ర పోషించిందని మహబూబ్ నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీయూటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు దేవన్న గారి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఆయన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం,కొత్తకోటలో ని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,ప్రభుత్వ పాఠశాల, గురుకుల,బాలికల, బాలుర ఉన్నత పాఠశాల లో జడ్పిహెచ్ఎస్ ఉర్దు మీడియం పాఠశాలలో జడ్పీహెచ్ఎస్ పాలెం పాఠశాలలో, జడ్పి హెచ్ఎస్ అమడబకుల ,మోడల్ స్కూల్ అమడబాకుల, కేజీబీవీ అమడ బాకులలో మరియు మదనాపురం మండల పరిధిలోనిటీస్ డబ్ల్యోఆరెస్/జేసీ సార్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ , జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమైక్య వాద సంఘమైన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నుంచి విడిపోయి తెలంగాణ సాధనకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి.యు.టి.ఎఫ్) స్థాపించి స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేసిందనీ అన్నారు. పాఠశాలలకు సరిపడు మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట వనపర్తి జిల్లా అధ్యక్షుడు పి.బాలచెన్నయ్య ప్రధాన కార్యదర్శి గంధం దాస్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాటాలు ఉధృతం: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింగ్ రావు అన్నారు. శనివారం సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ల బడ్జెట్ అని, అంబానీల, ఆదానీల బడ్జెటా ఆయన అభివర్ణించారు. వ్యవసాయ కార్మికులు వలసలు పోకుండా ఉపాధి హామీ చట్టానికి 99 వేల కోట్లకు, గాను 43 వేల కోట్ల బడ్జెట్ తగ్గించారని, రైతులకు, విద్య, వైద్యానికి బడ్జెట్ తగ్గించారని ఉపాధి ఉద్యోగాల కోసం కొత్తగా నిధులు కేటాయింపు చేయలేదన్నారు. కార్మిక సంఘాలకు నెలకు 26000 అడుగుతుంటే మోడీ నెలకు 5340 ఇస్తానంటున్నాడు.

కార్మికుల కష్టాలను దోపిడీ చేసినట్టు బడా దారులైన ఆదాని, అంబానీ, టాటాలకు లాభాలు చేకూర్చే విధానాలు చేపట్టారని దేశాన్ని దోచిపెట్టి ఆదాని ప్రపంచంలో రెండవ కోటీశ్వరుడు గా అబద్ధాలు, నకిలీ కంపెనీలు పెట్టి షేర్లు కొనిపించి ఎల్ఐసి, బ్యాంకులను ముంచాడని హిడెన్ బర్గ్ నివేదికతో ఆదానీ ప్రపంచంలో 45వ స్థానంలోకి దిగజారడని, బిజెపి మోడీ ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. మత దురహంకారం పెంచి లబ్ది పొందాలని, మతవిద్వేశం పెంచడానికి ప్రయత్నిస్తున్నాడని, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాల పై మార్చి 17 నుండి జాతాలు మూడు సెంటల నుండి ప్రారంభమై లక్షలాది ప్రజలను సమీకరించి బిజెపి విధానాలపై ప్రచారం చేయాలని సీపీఐ(ఎం) నిర్ణయి ంచిందన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు లు ప్రజలను సమీకరించి ఏప్రిల్ 5 చలో ఢిల్లీ చేపట్టాలని, బిజెపిని రాష్ట్రంలోను దేశంలోనను ఓడించాలని, ప్రజల్లోకి విస్తృత ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ మాట్లాడుతూ బీజేపీ విధానలను వెనక్కి నెట్టాలని ప్రజాస్వామ్యంలో లౌకికతత్వం పౌర హక్కులను హరిస్తున్నారని, అందుకే ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఇందులో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఆర్ వెంకట్రాములు, జిల్లా కార్యదర్శి ఏ రాములు, కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, బి చంద్రకాంత్, సీనియర్ నాయకులు ఆర్. రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ భవన నిర్మాణ పనులు ప్రారంభం



బాలానగర్ : రాజాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల అనుసారం పంచాయతీ భవన పనులను సర్పంచ్ బచ్చిరెడ్డి శనివారం పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు అనుసారం పనులను ప్రారంభించి రెండు నెలలలో భవనాన్ని పూర్తిచేస్తూ స్థానిక ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్మింప చేస్తానని ఆయన అన్నారు. గతంలో ఉన్న పంచాయతీ భవనం ఇరుకుగా ఉండటంతో అనేక ఇబ్బందులు పడుతూ జాతీయ రహదారి ప్రక్కన కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాల ప్రక్కన భవన నిర్మాణం పనులను అధికారుల ఆదేశాల అనుసారం నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని అందులతో పంచాయతీ భవనాన్ని నిర్మిస్తానని అన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ నర్సింలు దండు శంకర్ కో ఆప్షన్ సభ్యులు తోపాటు పలువురు ఉన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి వాడలో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులను పూర్తి చేశామని ఇప్పటికే ప్రభుత్వం తమకు కోటి యాభై లక్షల రూపాయలు బిల్లు రావాల్సి ఉందని ఆయన అన్నారు.

వాహానాలకు వేలపాట.,

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని శ్రీరామ్ నగర్ స్టేషన్ రోడ్డు నందు గల ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు శనివారం నిర్వహించిన వేలం పాట ద్వారా ఐదు వాహనాల గాను నాలుగు ద్విచక్ర వాహనాలను వేలంపాట ద్వారా ప్రజలు దక్కించుకున్నారని ఎక్సైంజ్ ఇన్స్పెక్టర్ ఏ బాలరాజు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. 50వేల గాను వేలం ద్వారా వచ్చిన రూపాయలు 1,19 000,వేల రూపాయలని ,వీటిలో 138 శాతం పెరుగుదల ఆదాయం వచ్చినట్లు ,దానిలో 7,140 జిఎస్టిగా ను పేర్కొన్నారు.

కోర్టు తీర్పు ఎక్కడిది... చదును చేసిన పొలం ఎక్కడిది..?

- సివిల్ కేసులో పోలీసు బందోబస్తు..!
- సర్వే చేసిన రిపోర్ట్ ఎక్కడ.. ప్రభుత్వ పొలం ఎక్కడ..!



నవ తెలంగాణ- జడ్చర్ల

కోర్టు తీర్పు తమకు వచ్చిందని కోట్ల విలువైన స్థలాలను పోలీసు బలగాల మధ్య చదును చేసిన సంఘటనలు న్యాయం ఎవరికి జరిగింది అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే పట్టణంలోని సర్వే నెంబర్ 18లో దాదాపు 24 ఎకరాల భూమి యజమానులం మేము అని ఈ స్థలాలను గతంలోని ప్లాట్లుగా విభజించి అమ్మేమంటూ కొందరు చదును చేసిన సంఘటన చోటుచేసుకుంది. భూమి యజమానుల కథనం మేరకు 1989లో దాదాపు 24 ఎకరాల స్థలాన్ని బాదేపల్లి చెందిన కొందరు మైనార్టీలతో కొనుగోలు చేశామని తదనంతరం 1990లో నాలా కన్వర్షన్ చేసి ప్లాట్లుగా విభజించామన్నారు. కానీ భూ యజమానుల వారసులం ఏమని మాకు తెలియకుండా ఎలా అమ్ముతారు అంటూ మరికొందరు కోర్టుకు వెళ్లడంతో 2003 వ సంవత్సరం వరకు వివిధ న్యాయస్థానాలలో కేసు నడిచిన చివరకు భూమి కొన్న వారిదే అంటూ తీర్పు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. కానీ 2003 నుంచి 2013 వరకు యజమానులు ఎందుకు కాలయాపన చేశారని ప్లాట్లుకున్నవారు తమ హద్దులు ఎందుకు పాతుకోలేరని అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2013 సంవత్సరంలో జడ్చర్ల జూనియర్ సివిల్ కోర్టులో తిరిగి పాత యజమానుల వారసులు కేసు వేయడంతో 2020 ఆ కేసును కొట్టేసిందని వీరు పేర్కొంటున్నారు. పదేళ్ల కాలం పాటు ఎందుకు కాలయాపన చేశారు అనేది 1000 కోట్ల ప్రశ్నగా మిగిలిపోయింది. శుక్రవారం రోజు భూ యజమానులు భూమిని లెవలింగ్ చేస్తుంటే దాదాపు 100 మంది పోలీసులు అక్కడ మొహరించడం వెనుక అర్థం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు. 24 ఎకరాల పొలానికి స్థానిక సర్వే ఏడి సర్వేయర్ గాని హద్దులు చూపించారని లేదా భూమి సాపు చేసుకునేందుకు తిరిగి లేఔటు ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు పర్మిషన్ ఇచ్చారా అనే ప్రశ్నలకు సమాధానమే లేకుండా పోయింది. ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండానే పోలీసుల అండదండలతో గుట్టల సైతం డోజర్ పెట్టి జెసిబి లు పెట్టి తొలగించడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. 24 ఎకరాలలో వెంచర్ చేసినప్పటికీ అందులో ప్రభుత్వానికి ఇవ్వాల్సిన 10 శాతం భూమి ఏమైందని సందిట్లో సడేమీయ అన్న చందంగా డోజర్ జెసిబి లతో ఉన్న పొలం మొత్తాన్ని దున్నుకున్నట్టు కొందరు ఆరోపిస్తున్నారు. ప్లాట్లు కొన్నామని ముందుకు వచ్చిన వారిలో చాలామంది దగ్గర ప్లాట్ లకు సంబంధించిన రిజిస్ట్రేషన్ కాగితాలు లేకపోవడం గమనార్హం. ఇదిలా ఉంటే పోలీసుల వాదన మాత్రం శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ఉండేందుకే ముందస్తుగా పోలీసులను మోహరించినట్టు పేర్కొంటున్న బాధితులు మాత్రం కేవలం తమను భయభ్రాంతులకు గురిచేసి పోలీసుల ముందుండి పొలాలను ఎలా సాఫ్ట్ చేస్తారని ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ మున్సిపల్ అధికారుల వివరణ ఎందుకు ప్రయత్నించగా వారు ఇలాంటి సమాధానం చెప్పకపోవడం వారికే తెలియాలి.



భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి

వనపర్తి : కంప్యూటర్లు, సెల్ ఫోన్లు ఇతర మాధ్యమాలతో కాలయాపన చేయకుండా విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని అదనపు జూనియర్ సివిల్ న్యాయ మూర్తి బి రవికుమార్ సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మహిళల అక్రమ రవాణా అనే అంశంపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ మూర్తి బి రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు తమకిష్టమైన రంగాన్ని ఎంచుకొని భవిష్యత్తుకు ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి భరత్ కుమార్, న్యాయవాది శ్రీనివాస ఆచారి ,న్యాయవాదులు ఉత్తరయ్య కృష్ణయ్య జాకీర్ హుస్సేన్ నరేందర్ ఆంజనేయులు రాందూలి ఆంజనేయులు సురేష్ ప్రధానోపాధ్యాయులు అయోధ్య రాముడు విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాముకు ఘన సన్మానం

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన వడ్డె రాము మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పన్నా జిల్లాలో చిత్రశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో వివిధ రాష్ట్రాల జట్ల మీద చక్కటి ప్రతిభ కనపరచి మొదటి బహుమతి కైవసం చేసుకున్నాడు. నేపాల్‌లో నిర్వహించే ఆరవ అంతర్జాతీయ పోటీలకు ఎంపిక అయినందుకు ఆత్మకూరు పట్టణానికి చెందిన వడ్డె రాము ను స్థానిక ఎస్సై పుట్ట మహేష్ గౌడ్, వార్డ్ కౌన్సిలర్ చెన్నయ్య పట్టణవాసులు రాము ను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాము తల్లిదండ్రులు, మిత్రులు పాల్గొన్నారు.

లక్ష్మి ఆశయాలను కొనసాగిస్తాం : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - వీపనగండ్ల

లక్ష్మీ ఆశయాలను కొనసాగిస్తాం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ అన్నారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో లక్ష్మి రెండో వర్ధంతి సభను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా లక్ష్మి చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శ ఎండి జబ్బర్ నివాళులు అర్పించారు.అనంతరం వర్ధంతి సభకు కార్యదర్శి బాల గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎండి జబ్బార్ మాట్లాడుతూ లక్ష్మి సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో 20 ఏళ్లుగా పేదల పక్షాన పోరాడుతున్న జాతీయ రాష్ట్ర నాయకులకు తన సేవలను అందించి ఉద్యమానికి ఊపిరి పోసిందన్నారు. నేడు



లక్ష్మి మన ముందు లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఆమె మన ముందు భౌతికంగా లేకపోయినా ఆమె నడిపిన మార్గంలో మనమంతా నడుస్తూ లక్ష్మి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్‌రెడ్డి ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం కృష్ణయ్య, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మండల నాయకులు మురళి నాగరాజు, ఈశ్వర్, సిఐటియు నాయకులు రంజాన్ ఆలీ, ఐద్వా జిల్లా నాయకురాలు సాయి లీల, పిఎన్ఎం నాయకులు శివ, గ్రామ పార్టీ నాయకులు వి కృష్ణయ్య, వెంకటస్వామి, కురుమయ్య రామకృష్ణ తిరుపతయ్య ఐద్వా నాయకురాలు రాణి, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు

డిడబ్ల్యు ఓ కు సమ్మె నోటీసు అందజేత



నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 1,2,3 తేదీలలో సమ్మె జరుగుతుందని డి.డబ్ల్యూ.ఓ రామ్ మహేశ్వరెడ్డి, సిడిపిఓ కృష్ణ చైతన్యకు సమ్మె నోటీసులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ 20 కోర్కెల సాధన కోసం రాష్ట్ర వ్యాప్త సమ్మె జరుగుతున్నదని, నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని ఆయన కోరారు. అంగన్వాడి వ్యవస్థకు నష్టం కలిగించే నూతన జాతీయ విద్యా విధానం ఉపసంహరించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు గ్రాట్యుటీ చెల్లించాలని, చివరి జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వ టీచర్లతో సమానంగా అంగన్వాడి టీచర్లకు వేతనం లో సగం పెన్షన్ ,ఈఎస్ఐ ,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 2018లో అక్టోబర్లో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు టీచర్లకు 1500 /-,హెల్పర్లకు 1250/- రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్స్ తో సహా చెల్లించాలన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, అంగన్వాడీలకు హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఎన్ హెచ్.టిఎస్ యాప్ రద్దు చేయాలని, మట్టి ఖర్చులకు 50 వేలు ఇవ్వాలన్నారు. ఈ సమ్మెలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు అందరూ పాల్గొనాలని కోరారు. మార్చి 1న ప్రాజెక్టు కార్యాలయం ముందు వనపర్తి, ఆత్మకూరు, పెబ్బేరు ప్రాజెక్టుల్లో ధర్నాలు చేస్తామన్నారు. మార్చి 2, 3 తేదీలలో వంటావార్పుతో సహా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు 36 గంటల ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్లు టీచర్లువిధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద, జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి కవిత, జిల్లా కోశాధికారి రాధా, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షుడు జ్యోతి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏం. రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ తదితరులు పాల్గొన్నారు.

సీఐ శ్రీనివాస్ రెడ్డిని విధుల నుంచి తొలగించాలి

- రౌడీ షీట్ ఓపెన్ చేసి కఠినంగా శిక్షించాలి
- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

నవతెలంగాణ- వనపర్తి రూరల్ /పెద్దమందడి

వనపర్తి జిల్లా కొత్తకోట సిఐ శ్రీనివాస్ రెడ్డిని విధుల నుంచి తొలగించి, అతనిపై రౌడీ షీట్ ఓపెన్ చేసి కఠినంగా శిక్షించాలని బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ బాంక్వెట్ హాల్ లో బాధితుడు శివ యాదవ్ తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామానికి చెందిన శివ యాదవ్ ను తేదీ 22/02/23 నాడు మనిగిల్ల నుండి వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి చట్టవిరుద్ధంగా ఒక రోజంతా స్టేషన్లో పెట్టి సీఐ శ్రీనివాస్ రెడ్డి బాధితుడు శివ యాదవ్ ను విచక్షణా రహితంగా కొట్టడమే గాక త చిత్ర హింసలకు గురిచేశాడని మండిపడ్డారు. ప్రజలు కట్టిన పన్నులచే జీతాలు తీసుకుంటూ పార్టీ కార్యకర్తల్లా పనిచేయడం సరికాదన్నారు. గతంలో సిఐ పై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ప్రస్తుతం పని చేస్తున్న కొత్తకోట, వనపర్తిలో కూడా అనేక దందాలకు పాల్పడుతున్నాడని అయినా కూడా ఉన్నతాధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఒక నాయకుడి మెప్పు కోసం ఖాకి డ్రెస్ వేసుకుని ఇంత నీచంగా వ్యవహరించే బదులు ఆ నాయకుడి ఇంటి ముందు వాచ్ మెన్ డ్యూటీ చేయడం మంచిదని హితవు





పలికారు. రౌడీలా వ్యవహరిస్తూ, చట్టవిరుద్ధంగా స్వంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న పోలీస్ అధికారిపై రౌడీ షీట్ ఓపెన్ చేసి అతనిని కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు దీనిపైపెద్దమందడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని జిల్లా ఎస్పీ, డిఐజి, తెలంగాణ డిజిపికి కూడా ఫిర్యాదు కాపీలు పంపామని ఆయనతెలిపారు. తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ బీసీ కమిషన్ కు కూడా వెళతామన్నారు. శివయాదవ్ కుటుంబానికి ప్రాణ హాని ఉందని, వారికి ఏం జరిగినా సిఐ శ్రీనివాస్ రెడ్డి బాధ్యత వహించాలని పోలీస్ కేసులకు భయపడే ప్రసక్తే లేదని, ప్రజాస్వామ్య బద్ధంగా, న్యాయపోరాటం చేస్తామని ఈసందర్భంగా ఆయన స్పష్టం చేశారు. బాధితుడు శివ యాదవ్ మాట్లాడుతూ వాట్సప్ గ్రూపులో వచ్చిన ఓ పాత వీడియోను ఫార్వార్డ్ చేశానన్న నెపంతో వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి, సిఐ శ్రీనివాస్ రెడ్డి నన్ను బూటు కాలితో తన్ని, టైర్ తో విచక్షణా రహితంగా కొట్టడమే గాక, రాత్రంతా చిత్ర హింసలు పెట్టారని, కొట్టిన విషయం జడ్జి గారితో చెబితే నన్ను, నాకుటుంబాన్ని ఎన్ కౌంటర్ చేస్తానని బెదిరించాడన్నారు. అతనిని సస్పెండ్ చేసి, నన్ను, నాకుటుంబాన్ని ఆయన బారినుండి రక్షించాలని కోరారుఈకార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోనెల శ్రీనివాస్ యాదవ్, బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు అంజన్న యాదవ్, శేఖర్ గౌడ్, స్వామి నాయుడు,బంజారా గిరిజన విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్, రాష్ట్ర ఇంచార్జి సంతోష్ రాథోడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రావణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

గత నెల రోజుల నుండి షీ టీం వారు వనపర్తి పట్టణంలోని బస్టాండ్ మహిళా డిగ్రీ కళాశాల రోడ్డు గ్రీన్ పార్క్ ఏరియాలలో ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నటువంటి వారు ,మైనర్లు బండ్లు నడుపుట లైసెన్సు లేకుండా వాహనాలు నడిపే వారిని పట్టుకున్నారు. పట్టుబడిన వారిని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో 14 మంది ఆకతాయిలకు వారి తల్లిదండ్రులకు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి కౌన్సిలింగ్ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనపర్తి జిల్లా పోలీసు శాఖ స్త్రీల సంరక్షణ కోసం అనేక చర్యలు తీసుకుంటుందని అందుకు అవసరమైన చర్యలు చేపడుతుందని ఆడపిల్లల భద్రత కోసం పోలీసులు షీ టీం ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆకతాయిలకు కౌన్సిలింగ్ ద్వారా వారి చెడు ప్రవర్తన ను మార్చుకోవడానికి బాధ్యత గల పౌరులుగా మారే అవకాశం కల్పిస్తున్నామని ఆమె



అన్నారు. ఆడవారికి ఎదురయ్యే భౌతికపరమైన దాడులు లైంగిక వేధింపులు నుంచి రక్షించేందుకు జిల్లా పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉంటున్నారని ఆడవారిని ఇబ్బందులు పెట్టే వారిని ఉపేక్షించేది లేదని అటువంటి వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హామీ హెచ్చరించారు. మైనర్లు బైక్ నడుపుతూ పట్టుపడితే తల్లిదండ్రులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని వారి లైసెన్సులు సీజ్ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై స్వాతి సిబ్బంది పాల్గొన్నారు.

వరి పంటలను పరిశీలన

నవ తెలంగాణ పెబ్బేరు

పెబ్బేరు మండలంలోని వివిధ గ్రామాలలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి చంద్రమౌళి పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా శనివారం బునియాదిపురం గ్రామంలో వరి పంట పొలాలను వ్యవసాయ అధికారి మరియు రైతుల క్షేత్రస్థాయిలో వెళ్ళినప్పుడు పంట పొలంలో తెగుళ్ల మరియు సూక్ష్మ పోషక లోపం లక్షణాలను గుర్తించడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారి చంద్రమౌళి రైతులకు వివరించారు. ముఖ్యంగా ఈ వరి పంటల్లో ప్రస్తుతం సూక్ష్మ పోషకాలు అయినటువంటి జింకు మరియు పొటాష్ లోపం లక్షణాలు వరి పంటలో గుర్తించారు .దీని నివారణకు జింకు సల్ఫేట్ 250 గ్రాములు / ఒదానితోపాటు 13- 0- 45 -800 గ్రాముల చొప్పున ఎకరాకు పిచికారు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి చంద్రమౌళి చెప్పారు.



అంతేకాకుండా వరి పంటలో జింక్ లోపం వచ్చినప్పుడు రైతు సోదరులు కింది విధంగా గమనించాలని జింకు ధాతు లోపం వలన పై నుండి 3 లేదా 4 ఆకుల్లో మధ్య ఈనె పాలి పోతుంది, ఎక్కువ లోపం వున్నప్పుడు ముదురాకు చివర్లలో, మధ్య ఈనెకు ఇరు ప్రక్కల త్రుప్పు లేక ఇటుక రంగు మచ్చలు కనబడతాయని వ్యవసాయ అధికారి చంద్రమౌళి చెప్పారు. అంతేకాకుండా వరి పంటలో అగ్గి తెగుళ్లు, కాండం తొలిచే పురుగులు కూడా కూడా ఆశించాయన్నారు. ప్రధానంగా ఈ అగ్గి తెగులు ఆశించినప్పుడు ఆకుల పైన ఈ మచ్చల అంచులు ముదురు గోధుమ రంగు లేదా నలుపు రంగులో వుండి మచ్చల మధ్య భాగం బూడిద లేక తెలుపు రంగులో వుండి అనుకూల వాతావరణ పరిస్థితులలో మచ్చలు ఒకదానితో ఒకటి కలిసి పోయి ఆకులు పాక్షికంగా లేదా మొత్తం ఎండిపోతాయి అని వ్యవసాయ అధికారి చంద్రమౌళి చెప్పారు. దీని నివారణకు ట్రైసైక్లజోల్ 0.6 గ్రా. లేదా ఐసోప్రోథయాలేన్ 1.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీ/లీటరు నీటికి చెప్పున కలుపుకొని తెగులు ఉధృతిని మరియు నెలకొన్న వాతావరణ పరిస్థితులను బట్టి 10-15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలని వ్యవసాయ అధికారి చంద్రమౌళి సూచించారు. రైతులు సలహాలు సూచనల కొరకు మండల వ్యవసాయ కార్యాలయం సంప్రదించాలని అధికారులు చెప్పారు.ఈ వ్యవసాయ క్షేత సందర్శన కొరకు మండల వ్యవసాయ అధికారి చంద్రమౌళి , ఏఈఓ నరేష్ రైతు సోదరులు మద్దిలేటి శేఖర్ కురుమన్న , గుంటి శంకర్ పాల్గొన్నారు.

పసిపాప వైద్యం కోసం ఆర్థికసాయం



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన బుడగ జంగం చెలిమిళ్ళ ఆంజనేయులు ఇటీవల గుండె పోటుతో మరణించారు. తన మరణం మరవక ముందే తన ఏడు నెలల కూతురికి నిమోనియా రావడంతో మహబూబ్‌నగర్ ఎస్వీఎస్ హాస్పిటల్‌లో చేరారు. వైద్య ఖర్చులకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో బెడ బుడగ జంగం కమిటీ ముందుకు వచ్చి ఆర్థికసాయం చేశారు. కమిటీ సభ్యులు బందు మిత్రులు అందరూ కలిసి 34420రూపాయలు జమ చేసి హాస్పిటల్ కి వెళ్లి తన తల్లి బుడగ జంగం శశికళ కి సహాయం అందించారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం చేసిన ప్రతి ఒక్కరికి బాధితురాలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆర్థికసాయం చేసిన వారిలో బి. ఆంజనేయులు, బి.బందెన, బి. రాములు, ఉప సర్పంచ్ బి.చంద్రయ్య, బి.రామచంద్రయ్య, బి. వెంకట్, డి. రాములు, బి కృష్ణ, ఎస్ .సురేష్, ఎస్. మహేష్, డబ్బాల మల్లేష్, శివకుమార్, శంకర్ నాయక్, ఎస్ శ్రీను తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను ఆదరించండి



నవతెలంగాణ -చిన్నంబావి

మండలంలోని అమ్మాయి పల్లి, దగడపల్లి గ్రామలలో శ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ క్యాంపియన్ చేస్తూ కమ్యూనిటీ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రామిక వికాస కేంద్రం మండల కోఆర్డినేటర్ మీసాల మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ బడులను ఆదరించాలని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను కూడా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజనం, రెండు జతల దుస్తులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఒక సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని, ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రభుత్వం మన ఊరు మన బడి కార్య క్రమం చెప్పట్టి అన్ని మౌలిక వసతులను సమకూరుస్తుందన్నారు. అలాగే శ్రామిక వికాసం కేంద్రం కూడా ఉన్నత పాఠశాలను డిజిటల్ ఎడ్యుకేషన్ వైపు పిల్లలను ఎదిగించాలనే సదుద్దేశంతో పాఠశాలకు సైన్స్ ల్యాబ్ కు సంబంధించిన మెటీరియలును కంప్యూటర్ కు సంబంధించిన పరికరాలను సమకూర్చి వారికి శిక్షణ ఇచ్చి వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పాటున అందించడానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్ కుమార్, ఉపసర్పంచ్ అనిత రాజ గౌడ్, అంగన్వాడీ టీచర్ సుధా రాణి, ఆశా వర్కర్ మన్నెమ్మ, స్టెమ్ టీచర్స్ సుమతి, బాలకృష్ణ,ఎస్ వి కె కమ్యూనిటీ ఆర్గనైజర్ హైమావతి పాల్గొన్నారు.

ప్రజలంతా సంతోషంగా ఉండాలి : సింగిరెడ్డి వాసంతి

నవతెలంగాణ -పెద్దమందడి.

కోట మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా సుఖసంతోషాలతో మెలగాలని సింగిరెడ్డి వాసంతి అన్నారు. శనివారం పెద్దమందడి మండల పరిధిలోని అల్వాల గ్రామంలో కోట మైసమ్మ తల్లి నూతన విగ్రహావిష్కరణ, బొడ్రాయి విగ్రహాల ఆవిష్కరణ ఉత్సవాలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి నూతనంగా ఏర్పాటుచేసిన కోట మైసమ్మ తల్లి, పెద్దమ్మ విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులు వేసిన పంటలు అధిక దిగుబడులను ఇస్తూ, రైతుల కళ్ళలో ఆనందం ఎల్లప్పుడూ ఉండాలని ఆమె అన్నారు. వనపర్తి జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, డిసిసి కార్యదర్శి మొగిలి సత్యరెడ్డి కోట మైసమ్మ విగ్రహాన్ని దర్శించుకుని 30 వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో నూతన విగ్రహాల ఆవిష్కరణ బొడ్రాయి ప్రతిష్టాల నందువల్ల అల్వాల గ్రామంలో బంధుమిత్రులతో అంగరంగ వైభవంగా సర్పంచ్ సువర్ణ జగన్మోహన్ రెడ్డిలు భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసి అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వివిధ పార్టీల నాయకులు, భక్తులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ- వనపర్తి

గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్య నాయక్ కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డిపో దగ్గర తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా బాల్య నాయక మాట్లాడుతూ నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మార్చి 1, 2, 3 తేదీలలో నిర్వహించనున్న గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలకు జిల్లాలోని గిరిజనులు అంతా పాల్గొనాలని ఆయన కోరారు. మిర్యాలగూడ పట్టణంలో మార్చి ఒకటో తేదీన భారీ బహిరంగ సభ, ర్యాలీ ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలో నెలకొన్న వివిధ రకాల గిరిజనుల సమస్యలపై చర్చించేందుకు గిరిజన సంఘం నాయకులు కార్యకర్తలు, తరలిరావాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తెగల సంస్కృతితో ఆటపాట కళా ప్రదర్శనతో పాటు రెండు వేల మంది గిరిజన యువతి యువకులతో గ్రీన్ టీ షర్టు కవాతు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి తాండ గిరిజన గూడాల నుంచి ఎరుకల పెంటల నుండి కుటుంబ సమేతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభలలో గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు చేసిన పోరాటాలు, కార్యక్రమాలు సాధించిన విజయాలను సమీక్ష చేసుకొని రాబోయే మూడేళ్ల పాటు చేయాల్సిన కర్తవ్యాలను రూపొందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోభూముల సమస్య ప్రధానంగా ఉందని, ఈ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన హామీ మేరకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హక్కు పత్రాల కోసం ప్రభుత్వం పై పోరాడేందుకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యురాలు, రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు బృందా కారత్, ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మీడియం బాబురావు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు చంద్రు నాయక్, శంకర్ నాయక్, రాములు, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ బెల్ట్ పోటీలో కొత్తకోట విద్యార్థుల ప్రతిభ



కొత్తకోట : హైదరాబాద్ మహానగరంలోని రవీంద్ర భారతిలో విక్టరీ షోతో ఖాన్ ఆర్గనైజేషన్ నిర్వహించిన బ్లాక్ బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించారు. ఈ ఎగ్జామ్లో కొత్తకోటకు చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ హీరో సుమన్ తల్వార్ చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కరాటే చాలా ముఖ్యమైనదని బాలికలకు కచ్చితంగా కరాటే శిక్షణ ఇప్పించాలని పేద విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వాలని వారి ఆదేశించారు.తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ కరాటే నేర్పించలని కోరారు. కొత్తకోటలో 26 సంవత్సరాల నుండి ఎంతోమంది విద్యార్థి విద్యార్థి విద్యార్థులకు కరాటే శిక్షణ ఇస్తూ వారిని జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో పథకాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా మాస్టర్ అబ్దుల్ నబీ, సుమన్ తల్వార్ ను శాలువా తో సన్మానించారు. వీరిలో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు జస్వంత్ చారి, శశికాంత్ రెడ్డి, పవన్ తేజ్ కుమార్ యాదవ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ చీఫ్ ఆర్ మల్లికార్జున్ గౌడ్, గిద్దలూరు శ్రీనివాస్, కే ప్రసాద్ గౌడ్, మల్లేష్, విటల్, పెబ్బేర్ శ్రీనివాసులు, జాఫర్ సాదిక్ జి హరీష్ యాదవ్, ఇంతియాజ్ సుమా, జాంగిర్, శివరాజ్,కురుమూర్తి, అంజి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ మహిళలకు పింఛన్లు ఇవ్వాలి : పి. కళావతమ్మ

వనపర్తి : వృద్ధాప్య పింఛను గల భర్త మరణించిన మహిళలకు వెంటనే పింఛన్లు ఇవ్వాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పి. కళావతమ్మ డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం వనపర్తిలోని తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ కింద వృద్ధాప్య పింఛను కలిగిన భర్త మరణిస్తే, భార్యకు వెంటనే పింఛన్ మంజూరు ఇస్తామని దరఖాస్తులను స్వీకరించారని తెలిపారు. గ్రామ కార్యదర్శులకు జిల్లాలోని ఎంపీడీవోలు ఇచ్చిన ఆదేశం మేరకు ప్రభుత్వ ఆదేశాలు వచ్చాయని దరఖాస్తులు ఆగ మేఘాల మీద తీసుకున్నారని తెలిపారు. జిల్లాలోని 14 మండలాల నుంచి 474 దరఖాస్తులు వచ్చాయని, సంబంధిత జిల్లా అధి కారులు చెబుతున్నారని ప్రభుత్వానికి మంజూరు కోసం పంపామంటున్నారని తెలిపారు. వృద్ధుడైన భర్తకు పింఛను వస్తే భార్యకు ఆసరా అయ్యేదని భర్త మరణించడంతో పింఛన్ ఆగిపోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పింఛన్ల కోసం ఆశతో ఎదురు చూస్తున్న వృద్ధ మహిళలకు వెంటనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య నాయకులు జయమ్మ లావణ్య, జ్యోతి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

శివాలయం గజ స్థంభం ప్రతిష్ఠాపన



ధన్వాడ : పాత పల్లి గ్రామ శివాలయం గజ స్థంభం ప్రతిష్టాపన ప్రభుత్వ గురుస్వామి స్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ జి కృష్ణయ్య ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు గజ స్తంభం దాతలు. డింషప్పల పెద్ద భీమప్ప , కురువ గోవిందమ్మ స్తం భాన్ని గ్రామ పెద్దలు భక్తులు ఉద యం ఐదు గంటల నుండి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు టేరప్ప నర్సింలు తిమ్మయ్య రాజప్ప తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న నట్టల నివారణ కార్యక్రమం

ఆత్మకూరు : ఆత్మకూరు మండల పరిధిలోని మోట్లంపల్లి ,మేడేపల్లి గ్రామాలలో గొర్రెల, మేకలకు ఆత్మకూరు మండల పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ కే శ్రీనివాసులు ఆధ్వర్యంలో నట్టల నివారణ మందులు గొర్రెలకు మేకలకు ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ కే రమేష్ ,జేవివో నిర్మల, విఏ లు మహమూద్, గ్రామాల గొర్రెల మేకల పెంపకం దారులు పాల్గొన్నారు.

డ్రైనేజి కి అడ్డు వస్తే ఉపేక్షించేది లేదు : కమిషనర్

అయిజ : అయిజ పురపాలక సంఘం పరిధిలో పెద్ద వాగు నుండి కొత్త బస్టాండ్ వరకు ఎడమవైపు డ్రైనేజి నిర్మాణం కొరకు రోడ్డు పైకి వచ్చిన నిర్మాణాలను మున్సిపల్ జేసిబితో తొలగించి వేసిన మున్సిపల్ కమిషనర్ నర్సయ్య ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన రహదారి కి ఇరువైపులా నూతన డ్రైనేజి నిర్మాణం చేపడుతున్నామని, అందులో భాగంగానే రోడ్ల పై కి వచ్చి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వాటిని ఇప్పుడు తొలగించడం జరుగుతుందని తెలిపారు. నేడు పెద్ద వాగు సమీపంలో ఆదినారాయణ ఆక్రమించి 50 ఫీట్ల కంటే ముందుకు వచ్చిన భాగాన్ని కూల్చివేయడం జరిగిందన్నారు. మిగతా వారు కూడా వెంటనే మియొక్క భవనాలు రోడ్డు మధ్యభాగం నుండి 50 ఫీట్ల అవతల ఉండేలా చూసుకొని ముందుకు వచ్చిన వాటిని తొలగించుకోవాలన్నారు.లేనియెడల మా మునిసిపల్ జేసిబితో తొలగిస్తామని తెలిపారు. ఇకపై ఎవరు కూడా రోడ్లనుగాని డ్రైనేజి పై గాని అక్రమంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మల్లారెడ్డి నిగెలిపించండి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

విద్యారంగం బాగు కొరకు గెలిపించాలని టియుటిఎఫ్ వనపర్తి కమిటీ సభ్యులు అన్నారు శనివారం నాడు ప్రచారంలో భాగంగా వనపర్తి లో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆయన మాట్లాడుతూ సమైక్య వాద సంఘమైన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నుంచి విడిపోయి తెలంగాణ సాధనకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ కొటేషన్ స్థాపించి స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేసిందని ఆనాటి పాలకులు ఎన్ని కుతంత్రాలు నిర్బంధాలకు పాల్పడిన లొంగకుండా తెలంగాణ ఉద్యమం చేశారని తెలిపారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమ సదస్సులు నిర్వహించి ఉపాధ్యాయులను ప్రజలను ఉద్యమ వైపు చెప్పేందుకు అవగాహన కల్పించామని ఒక వైపు తెలంగాణ ఉద్యోగం చేస్తూనే పాఠశాలల అభివృద్ధికి కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి బాల చెన్నయ్య ప్రధాన కార్యదర్శి గంధం దాస్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
ఆదివారం 26 ఫిబ్రవరి 2023

బాధితుడికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని జొన్నల బగుడాలో శనివారం వ్యవసాయ పొలంలో వ్యవసాయ పనిముట్ల కోసం వేసుకున్న పూరి గుడిసె కాలిపోవడంతో అందులో ఉన్న వ్యవసాయ పనిముట్లు, తదితర సామాగ్రి పూర్తిగా కాలిపోయిందని బాధితుడు మూడవత్ గోపాల్ నాయక్ తెలిపారు. ఈ విషయం తెలిసిన హర్షఅన్న యువసేన తాలూకా నాయకులు రవినాయక్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి తెలియపరచి, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రూ. 10వేలు బాధితుడు కి అందజేశారు. తమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు బాధితుడు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బీరంహర్షవర్ధన్ రెడ్డికి, రవి నాయక్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సైని సస్పెండ్ చేయాలంటూ ధర్నా..



నవతెలంగాణ-కోడేరు

మండల ఎస్సై నరేందర్‌రెడ్డిని సస్పెండ్ చేయాలంటూ సీపీఎం నాయకులు శనివారం మండల కేంద్రంలో ధర్నా చేసి డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వివరాల్లోకి వెళితే ఈ నెల 23న నాగులపల్లితండాకు చెందిన రాత్లావత్‌లాలమ్మ భర్త మీటు అనే వ్యక్తి ఇంటిస్థలం కొనుగోలు చేసిన విషయం ఒకే ప్లాటును ఇద్దరు వ్యక్తులకు అమ్మినందున ఇరువర్గాల వాదనలు విని తగాదాను పరిష్కరించాలని పోలీస్‌స్టేషన్‌కు బాధితుల వెంట వెళ్లిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ ఎస్సైని వివరణకోరగా ఎస్సై అకారణంగా నరసింహను పరుష పదజాలంతో దూషించి తనకే డైరెక్షన్ ఇస్తావా అంటూ సెల్ఫోన్ లాక్కుని అగౌరవపరిచి బయటకి గెంటివేశాడని తహసిల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ, సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏం బిచ్చన్న, ఎండీ మాలిక్, నాగేంద్రం, కురుమయ్య, డి శివయ్య, వెంకటయ్య ,శివ, రవి తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ

నవతెలంగాణ -తాడూర్

మండల కేంద్రంలోని తాడూరు గ్రామానికి సంబంధించిన కంటి వెలుగులో పరీక్షచేయించుకున్నా రు. కంటిచూపులు లేని వారికి శనివారం స్థానిక అంగన్వాడీ సెంటర్లో కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు ఏఎన్ఎం రాజేశ్వరి తెలిపారు. తాడూరులో దూరదృష్టికలిగిన 190మందికి కంటి అద్దాలను ఆర్డర్ చేయగా 49మంజూరైనట్లు వాటిని లబ్ధిదారులకు పంచినట్లు తెలిపారు. మిగిలిన కంటిఅద్దాలు విడుతల వారీగా డెలివరీ అవుతున్నాయని వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు బాలమణి, సుమతి, సునీత, జ్యోతి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

చట్టబద్ధత కల్పించాలి

కందనూలు: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాలరాము మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో దండోరా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపితో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించకపోతే, రాష్ట్రంలో బీజేపీ నాయకులను అడుగడుగునా అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ రాష్ట్ర యువసేన అధ్యక్షుడు చుక్క వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు బోలే విష్ణు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బాకీ రేణుక, రామకృష్ణ, నాగరాజు, రాములు, పాల్గొన్నారు.

వీధి కుక్కల నుంచి జాగ్రత్తగా ఉండాలి

- హెల్త్ అసిస్టెంట్ గణేష్

నవతెలంగాణ -కందనూలు

వేసవికాలంలో వీధి కుక్కల నుంచి విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ గణేష్ అన్నారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ యాదయ్య ఆదేశానుసారం శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాలికల జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు వీధి కుక్కల నుంచి ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీధి కుక్కల నుంచి విద్యార్థులు తమను తాము రక్షించుకో వడానికి ఎలాంటి ఉపాయాలు తీసుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. వేసవికాలంలో కుక్కలు ప్రమాదకరంగా మారుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారని అన్నారు. తిండి నీళ్ల తగినంత దొరకక పోవడంతో చాలా దురుసుగా ఉంటాయని, డీహైడ్రేషన్ వల్ల ఎక్కువ మందిని కరుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనసూయ, లెక్చరర్లు లక్ష్మీ, వెంకటేశ్వర్లు, కళాశాల సిబ్బంది, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మురళి, సిబ్బంది పారిజాత, ఆర్పీలు విద్యావతి, భ్రమరాంబ, శ్రీదేవి పాల్గొన్నారు.

మూగ జీవాలను కాపాడుదాం

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మూగజీవాలైన మేకలు, గొర్రెలకు నట్టల వ్యాధి నిరోధక మందులు వేసి కాపాడుకుందామని గ్రామ సర్పంచ్ ఇందిరా రవి నాయక్ అన్నారు. శనివారం జొన్నలపాడులో పశువైద్య సిబ్బంది చారని వారికి ప్రతి రైతుమేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయించాలని, రైతులు కూడా వైద్య సిబ్బందికి సహకరించాలని ఆయన అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గంట్రావుపల్లి, నారాయణ పల్లి గ్రామాల్లో కూడా మేకలకు, గొర్రెలకు నటల నివారణ మందులు వేసినట్లు పశువైద్య సిబ్బంది తెలిపారు. మూడు గ్రామాల్లో 45,32 గొర్రెలకు, 452 మేకలకు నట్టల మందును వేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నజీరుద్దీన్, పశు వైద్యసిబ్బంది వెంకటేశ్వర్లు, వేమారెడ్డి, సలీం, గోపాలమిత్ర యాదగిరి, కర్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

అనారోగ్యంతో బాధపడుతు మెరుగైనచికిత్స చేయించుకోలేని బీద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం లాంటిదని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుజ్జుల పరమేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోనిసాతాపూర్ గ్రామానికి చెందిన జీ వరలక్ష్మికి రూ. 20 చెక్కును, అదేవిధంగాబొమ్మ సాని కుర్మయ్యకు రూ. 32వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుజ్జుల పరమేష్ తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మధుపుట్టపాగా, చౌటరాముడు, పుట్టపాగా బాలస్వామి, సంగనామాని మధు, రాముడు తదితరులు పాల్గొన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

తాడూర్ : ధరణి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కమిటీ , పిలుపుమేరకు శనివారం తాసిల్దార్ ఆఫీస్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు.అనంతరం డిప్యూటీ తాసిల్దార్ హమ్మద్ అలీకి అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్రసహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 2017 సంవత్సరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ సమగ్ర సర్వే ఇప్పటివరకు రైతుల రైతుల పాలిట శాపంగా మారిందని, ఇప్పటికీ ఇనాం, అసైన్డ్ గైరాన్, బంజరు భూములు అమలుకు కాలేదని, ఆ భూములలో సాగు చేసుకుంటున్న రైతులకు కొత్త పాసుబుక్కులు రాలేదన్నారు. దాంతో గ్రామాల్లో వేలాది మంది రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటిని ప్రభుత్వం వెంటనే సరిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు కొంకరి శ్రీనివాసులు, రైతు సంఘం మండల నాయకులు ఎండీ కుతుబ్‌దీన్, సీహెచ్ బాలరాజ్, కొప్పునూరు పెద్ద ఎల్లయ్య, మల్లేష్, సుధాకర్,రాముడు, సంగిశెట్టి,ఆంజనేయులు పాల్గొన్నారు.

బాలల సభతో విద్యార్థులకు మనోధైర్యం

తాడూర్ : మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం చిన్నారి బాలల సభ నిర్వహించారు. ఈ సభ ద్వారా విద్యార్థులే యాంకరింగ్ తోటి విద్యార్థులతో పాటలు ఆటలు ఆడించడంతో విద్యార్థులు చిన్నప్పటి నుండే భయాలను పారదోలి భవిష్యత్‌లో చక్కని వాక్చాతుర్యం సంపాదించి ధైర్యంగా సభల ద్వారా సందేశాలు ఇవ్వవచ్చని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు చదువుతోపాటు ఆటలు పాటలు ఎంత ముఖ్యమో ఈ సభల ద్వారా విద్యార్థులు తెలుసుకుంటారని ఉపాధ్యాయులు, తదితరులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

అసాంఘీక కార్యకలాపాలకు కేరాఫ్ మృగావణి రిసార్ట్



- టూరిజం శాఖామంత్రి సొంత ఉమ్మడి జిల్లాలో టూరిజం శాఖ దుస్థితి
- నిర్మాణం పూర్తయిన 2,3 సంవత్సరాలకే శిథిలావస్థకు చేరువ
- కోట్లాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం
- నిత్యం మూసివున్నా నెలనెల సిబ్బంది, బిల్లుల పేర డబ్బులు కాజేస్తున్న వైనం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలం, రంగాపూర్ పంచాయతీ పరిధిలోని ఉమామహేశ్వరంలో పర్యాటకుల వసతికోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలతో నిర్మించిన ఏర్పాటు చేసిన మృగావని డార్మెటరీ అధికారుల ఆలస త్వంతో రాష్ట్ర ఖజానాకు భారీ నష్టాలను మిగల్చడమే కాకుండా అసాంఘీక కార్యకలాపాలకు, మందుబాబులకు అడ్డాగా మారి పర్యాటకరంగానికి మచ్చను తెచ్చింది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. 2021 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిచే ఉమామహేశ్వర క్షేత్రానికి సుధూర ప్రాంతాల నుంచి తెలుగు రాష్ట్రాలనుంచే కాక కర్నాటక, తమిళనాడు వచ్చే భక్తులు సేద తీరేందుకు, పట్టణాలలో అనునిత్యం బిజీగా ఉండే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల వంటి వారు వారాంతాలలో అటవీ అందాలను తిలకించి ట్రెక్కింగ్ అనంతరం సేద తీరేందుకు తెలంగాణా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఉమామహేశ్వర క్షేత్రానికి దిగువ భాగాన ఉన్న భోగమహేశ్వరంలో డార్మేటరీ విశ్రాంతి గదుల నిర్మాణాన్ని కోట్లరూపాయలతో నిర్మించి యాత్రికులకు అందుబాటులో ఉంచారు. కాని అధికారుల పర్యవేక్షణ, నిర్లక్ష్యంతో కోట్లాది రూపాయలతో నిర్మించిన డార్మేటరీ, పరిసరాలు తుప్పలు పట్టి మట్టికొట్టుకొనిపోయి, ఏపుగా ఎదిగిన కంపలతో నిలిచింది. చూడచక్కని నిర్మాణం, అందమైన పూలతోటలతో ఆకర్షణగా తీర్చిదిద్ది యాత్రికులకు 2021 సంవత్సంలో అందుబాటులోకి తెచ్చి దాదాపు 3 సంవత్సరాలు పూర్తికాకుండానే అధికారుల నిర్లక్ష్యానికి బల్కె రంగులు వెలసి, తుప్పు పట్టి అందవిహీనంగా, తాగి పడేసిన మందు సీసాలతో, ఏపుగా పెరిగిన పొదలతో దిష్టిబొమ్మలా నిలిచింది. కనీసం అక్కడ ఒక రిసార్ట్ ఉన్నట్లు సూచించే బోర్డుకాని, సంప్రదించాల్సిన సిబ్బంది వివరాలు అందుబాటులో ఉంచాలన్న స్పృహను మరిచి తమ నిర్లక్ష్య ధోరణిలో అధికారులు ఉన్నారు.

పొంతన లేని సమాధానాలిస్తున్న మేనేజర్, డీఎంలు

ఇదే విషయమై నవతెలంగాణ విలేకరి అక్కడి ఇన్‌చార్జి మేనేజర్ రవి శంకర్, ఎండీ ప్రతాప్‌లను ఫోన్ ద్వారా సంప్రదించగా డార్మెటరీ అందుబాటులోకి ఇంకా రాలేదని, వాటర్, కరెంట్ సమస్య ఉందని ఒకరు, 2021లో అధికారికంగా ప్రారంభించబడి యాత్రికులు రానందువల్ల ఒక వాచ్‌మెన్, ఒక సెక్యూరిటీ సిబ్బంది మాత్రమే అక్కడ పనిచేస్తున్నారని ఇలా పొంతన లేని సమాధానాలిస్తున్నారు.

అందుబాటులోకి తేవాలి..



భక్తుల సౌకర్యార్థం నిర్మాణం పూర్తయి దాదాపు 3 సంవత్సరాలవుతున్నా ఈ డార్మెటరీతో ఎవ్వరికి ఉపయోగం లేకుండా పడావుపడి నామమాత్రంగా ఉండిపోయింది. చాలామంది ఇక్కడకు వచ్చి ఇష్టాను రీతిన మందుతాగి పరిసరాలలో ఖాళీసీసాలను చిందర వందరగా పడేస్తున్నారు. అసాంఘిక కార్యక్రమాలకు నెలవైంది. అధికారులు శ్రద్ధవహించి దీనిని అందుబాటులోకి తెవాలి. ఈ ప్రాంతాన్ని మరింతా అభివృద్ధి చేసి ఇక్కడి చదవుకున్న యువతకు ఇందులో ఉపాధి కల్పించాలి.

-తిర్పతయ్య, హన్మంతు, రంగాపూర్ గ్రామం

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- డీఈవో గోవిందరాజులు



నవ తెలంగాణ- బిజినేపల్లి

పదోతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత, విద్యా ప్రమాణాలు పెంపులో సబ్జెక్ట్ ఉపాధ్యాయులు పాత్ర కీలకమని డీఈవో గోవిందరాజులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదోతరగతి విద్యార్థుల గణిత ప్రీఫైనల్ పరీక్షలను ఆయన పరిశీలించారు. పాఠశాల విద్యార్థినిలకు అందించే మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన డిఈవో మెనూ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. బియ్యం నాణ్యతను పరిశీలించి బియ్యాన్ని శుభ్రమైన నీటితో కడిగి భోజనాన్ని వండాలని వంట ఏజెన్సీని ఆదేశించారు. ప్రతి నెల మూడోవ శనివారం నిర్వహించే టీచర్స్ పేరెంట్స్ మీటింగ్లను తప్పనిసరిగా నిర్వహించి, పాఠశాల అభివృద్ధిలో భాగ్య స్వాములను చేయాలని ప్రధానోపాధ్యా యురాలు లక్ష్మీ దేవమ్మను ఆదేశించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమా వేశంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలపై చర్చించిన అంశాలను పరిగణములకు తీసుకొని వెనకబడిన విద్యార్థుల సామ ర్థ్యాల పెంపుకై తరగతిగది బోధనలను మార్పు చేయాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనల సాగించాలన్నారు. అనంతరం 9వ తరగతి విద్యా ర్థుల ఆంగ్ల సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పదో తరగతిలో వంద ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో వచ్చే సందేహాలను నివృత్తి చేసుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలని, జిల్లాలోని ఏ పాఠశాల నుండైనా పదో తరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. అదేవిధంగా మండల పరిధిలోని చిన్న పీరుతండా గ్రామపంచాయతీ పరిధిలో కాట్రావత్ గిరిజన తండాలో గిరిజన ఆరాధ దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణపూజా కార్యక్రమాన్ని శనివారం సర్పంచ్ ముడవత్ సాలెమ్మ, బంజారా దీక్ష గురు పూజారి ఆర్. భోజ్ మహారాజ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మండల గిరిజన నాయకులు ఏం గోవిందునాయక్, అమర్ నాయక్ ధవునాయక్, పులియా నాయక్, నారాయణ, జంపాల నాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను పాఠశాలకు తప్పకుండా పంపించాలి

- మండల విద్యాధికారి శ్రీనివాస్



నవతెలంగాణ - తిమ్మాజీపేట

తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పం పించాలని మండల విద్యాధికారి శ్రీనివాసులు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. శనివారం జరిగే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మీటింగ్‌లో భాగంగా మండల కేంద్రంలో ఉన్న వాల్మీకి నగర్ ఉన్న ప్రాథమిక పాఠశా లను మండల విద్యాధికారి శ్రీనివాసులు శనివారం ఆకస్మికంగా తనిఖీచేసి అక్కడ జరుగుతున్న సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇస్తున్న హోమ్ వర్క్ చేస్తు న్నారా లేదా అనేది తల్లిదండ్రులు పరిశీలన చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. వెనకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బోధించాలని, 15 రోజులకు ఒకసారి ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించుకొని సమీక్షించుకోవాలని, ఎఫ్ఎల్ఎన్ అమలులో భాగంగా టిఎల్ఎం వినియోగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సమా వేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం, 50వేల ఆస్తి నష్టం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

జొన్నలబోగుడ మండల పరిధిలోని జొన్నల బోడ గ్రామంలో శనివారం వ్యవసాయ పొలంలో వ్యవసాయ పనిముట్లను ఇతర సామాగ్రిని విలువ ఉంచేందుకు ఏర్పాటు చేసుకున్న పోలీసు దగ్దమై కాలిపోయిందని తనకు 50 వేల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు మూడవ గోపాల్ నాయక్ తెలిపారు. తాను వ్యవసాయం చేసుకొని బ్రతుకుతున్నానని తనకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేసి ఆదుకోవలని బాధితుడు కోరారు.

జీవాల ఆరోగ్య సంరక్షణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

- జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డా జీవి రమేష్



నవతెలంగాణ -బల్మూరు

జీవాల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం వివిధ చర్యలు చేపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకొని పెంపకందారులు లబ్దిపొందాలని జిల్లా పశు వైద్యపశువైద్య సంవర్ధక శాఖఅధికారి డా జీవి రమేష్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ నెల 22నుంచి కొనసాగుతున్న గొర్రెలు, మేకల నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం లింగాలమండలం సూరాపూర్, బల్మూర్ మండలం రామాజిపల్లి గ్రామాల్లో ఏర్పాటు శిబిరాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గొర్రె కాపరుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధిపొందాలని సూచించారు. గొర్రెలు, మేకలలో రోగాలు ప్రభలకుండా సంవత్సరానికి మూడు పర్యాయాలు నట్టల నివారణ మందులను, వివిధ రకాల వ్యాధి నిరోధక టీకాలను పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మండల పశు వైద్య సిబ్బంతో సమీక్ష సమావేశం నిర్వహించే పలు శాఖ పరమైన అంశాల ను సమీక్షించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు డా. వెంకటేశ్వర్లు, డా. మహేశ్వరి పశువైద్య సిబ్బంది మాధ్య, శ్రీను, శ్రీమంజు, సమ్రీన్, వెంకటేష్, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయాలి

- మండల విద్యాధికారి చంద్రుడు నాయక్

నవతెలంగాణ - తెలకపల్లి

మనఊరు -మనబడి కింద కొనసాగుతున్న పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఎంఈవో ఎస్ చంద్రుడు నాయక్ సూచించారు. శనివారం మండల పరిధిలోని గట్టునెల్లికుదురు, గట్టురాయిపాకుల గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనఊరు -మనబడి కార్యక్రమం కింద పాఠశాలలో జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. పనులను సాధ్యమైనంత త్వరగాపూర్తి చేయాల్సిందిగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్‌లకు సూచించారు. ఈ సందర్భంగా తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించారు. జనవరి నెల వరకు విద్యార్థుల యొక్క ప్రగతిని ట్యాంగరింగ్ యాప్‌లో నమోదు చేయాల్సిందిగా పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహంగీర్ పాష, ఉపాధ్యాయులు చంద్రకాంత్ సీఆర్పీ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎన్ ఆర్ హైస్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్



నవతెలంగాణ- కందనూలు

అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరం 2023ను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సీఎన్ఆర్ హైస్కూల్‌లో మిల్లెట్స్‌తో తయారు చేసిన రకరకాల వంటకాలతో ఫుడ్‌ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావేత్త పాఠశాల చైర్మన్ చింతలపల్లి భాస్కర్‌రావు, చంద్రకళలు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వివిధ వింత రోగాలతో బాధపడుతున్న ప్రపంచానికి మిల్లెట్స్ పరిష్కారమని, శరీరానికి కావాల్సిన అన్నిరకాల పోషకాలు, విటమిన్లు, ఫైబర్, ఎమైనో ఆమ్లాలు, మినరల్స్ వంటివి పుష్కలంగా మిల్లెట్స్‌లో ఉంటాయని, బీపీ షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను సైతం కంట్రోల్ చేసే శక్తి మిల్లెట్స్‌కు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చింతలపల్లి భాస్కర్‌రావు, చంద్రకళ, ప్రిన్సిపాల్ కవిత, యాజమాన్యం ఫషియోద్దీన్, వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు అల్తాఫ్, భూపాల్, బిజ్జు,కోటేశ్వర్, శ్రీకాంత్, శివకుమార్, జగదీష్, రాంచందర్ పాల్గొన్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

- బీఎస్ఎఫ్ డిమాండ్

నవ తెలంగాణ -కందనూలు

విద్యార్థిని ప్రీతిపై జరిగిన ర్యాగింగ్‌ను, మానసిక వేధింపులకు గురిచేసిన సైఫ్‌ను పూర్తిగా విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. సీనియర్ విద్యార్థి ర్యాగింగ్, లైంగిక వేధింపులను భరించలేకనే ఎంజీఎం ఆస్పత్రిలో డ్యూటీ చేసే సమయంలో వైద్యవిద్యార్థిని ప్రీతి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిందని ఆయన పేర్కొన్నారు. కాకతీయ మెడికల్ కళాశాలలో సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులపై ర్యాగింగ్లు చేస్తున్నారని ఎన్నిసార్లు చెప్పినా అధికారులు చర్యలు తీసుకోకపోవడం మూలంగానే ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని విమర్శించారు. కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటన జరగకుండా ప్రభుత్వం పూర్తిస్థా యిలో అమ్మాయిలకురక్షణ కల్పించేవిధంగా చట్టపరమైన చర్యలు తీసుకో వాలన్నారు. లేనియెడల అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల నాయ కులను కలుపుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో క్రీడాకారులు సత్తా చాటాలి

- డాక్టర్ సోలపోగుల స్వాములు

నవతెలంగాణ -కందనూలు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో క్రీడాకారులు ప్రతిభ కనబరిచి సత్తాచాటాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం. విజేందర్‌యాదవ్, సెక్రటరీ డాక్టర్ సోలపోగుల స్వాములు అన్నారు. ఈ నెల 25, 26 తేదీలలో హన్మకొండ జిల్లా జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న జూనియర్ అథ్లెటిక్స్ 9వ యూత్ ఛాంపియన్‌షిప్‌కోసం జిల్లా క్రీడాకారులు 20 మంది పాల్గొన్నట్లు ఆయనతెలిపారు. క్రీడల్లో పాల్గొన్న వారికీ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్రసెక్రెటరీ సారంగపాణి చేతులమీదుగా క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఅథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే సారంగపాణి, వైస్‌ప్రెసిడెంట్ వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ క్రీడాకారుడు అంబ్రిల్‌సింగ్, డాక్టర్ సోలపోగుల స్వాములు, పరశురాముడు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, పీఈటీలు శ్యాం, జంగు, నాగరాజ్, శ్రీ మాన్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన



నవతెలంగాణ - తిమ్మాజీపేట

వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే చిరుధాన్యాలు ప్రతి ఒక్కరూ ఆహారంలో భాగంగా చేసుకోవాలని గ్రామస్తులకు రావేప్ విద్యార్థులు అవగాహన కల్పించారు. మండలంలోని కుమ్మెరాలో శనివారం రావేపు విద్యార్థులు గ్రామస్తులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. రాగి లడ్డు జొన్న మురుకు కొర్రల కిచిడి వంటి వివిధ రకాల చిరుధాన్యాల వంటకాలు గ్రామ మహిళలకు ప్రదర్శించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన స్కిట్ పోస్టర్ మేకింగ్ రోల్ ప్లే నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రావేప్ వి ద్యార్థులు వైష్ణవి, కరుణ, భవ్యశ్రీ, అఖిల, సాయిసంపద, హరిదీప్, కరుణశ్రీ, రిశ్విక, అమీనా, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని నాగనూలులో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్సై వీణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నాగనూలు గ్రామానికి చెందిన శైలజదిండి మండలానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. శివరాత్రికి స్వగ్రామం నాగనోలు చేరుకున్నది. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని మృతిచెందిందని సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని జర్నల్ ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ -బల్మూరు

మండల కేంద్రం బల్మూరుకు చెందిన బోటుక నరేష్ (29) అనే వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు గురువారం రాత్రి భార్యాభర్తలు గొడవపడి శుక్రవారం ఉదయం ఇంటి నుంచి 10 గంటల సమయంలో బయటకు వెళ్లినట్లు తెలిపారు. శుక్రవారం ఎక్కడికి వెళ్లాడని వెతికి చూడగా ఎక్కడ కనిపించకపోగా శనివారం సాయంత్రం నాలుగుగంటల సమయంలో గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ బావివద్ద చింతచెట్టుకు ఉరివేసుకొని మృతిచెందిన సంఘటన కొందరు గుర్తించి కుటుంబసభ్యులకు తెలియపరచినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఏఎస్ఐ రేనయ్య సంఘటన స్థలానికి వచ్చి కుటుంబసభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని శవాన్ని కిందకు దింపి పోస్ట్మార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు. మృతుడికి భార్య రాజేశ్వరి, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

మన ఊరు -మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ కోయా శ్రీహర్ష



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మనబడి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీరాజ్ అధికారులతో మన ఊరు మనబడి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొదటి విడతలో ఎంపిక చేసిన 174 పాఠశాలలో ఇప్పటివరకు 98 శాతం పనులు పూర్తి కావడం జరిగిందని అన్నారు. మిగిలిన పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కొన్ని పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, నిర్మాణ పనులు, పూర్తి ఫ్లోరింగ్ పనులు చేయాల్సి ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయలని అన్నారు. ఫర్నిచర్ సిద్ధంగా ఉందని త్వరగా పనులు పూరి చేసి పాఠశాలలో ఫర్నిచర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. మన ఊరు మనబడి పనులే కాకుండా ఇతర పాఠశాలలో నిర్మిస్తున్న కిచెన్ షెడ్లు డైనింగ్ హాలు గ్రామాల్లో జరుగుతున్న పనులు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. అభివృద్ధి పనులకు ఎక్కడ ఇసుక కొరత లేదని పనులు మార్చి మొదటి వారం వరకు పూర్తి చేయాలన్నారు. మండలాల వారిగా పనుల వివరాలను ఏయిల ద్వారా అడిగి తెలుసుకున్నారు. పనులు పూర్తయిన వారికి డబ్బులను చెల్లించడం జరిగిందని తెలిపారు. ఎవరికైనా డబ్బులు రాకపోతే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఈఈ పిఆర్ నరేందర్, డిపిఓ మురళి, బాబురావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తనయుడిచేతిలో తండ్రి హతం

నవ తెలంగాణ- గట్టు

తనయుడి చేతిలో తండ్రి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఇందువాసిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై పవన్ కుమార్ కథన మేరకు.. ఇందువాసికి చెందిన ఉరుకుందు (48) తనయుడి చేతిలో మృతిచెందాడు. మృతుడు రోజూ తాగి ఇంటికి వచ్చి ప్రతిరోజూ భార్య, కొడుకులతో గొడవలు పెట్టుకునేవాడు. అంతేకాకుండా గ్రామస్తుల వద్ద అప్పులుచేసి మద్యానికి బానిసై జులాయిగా తిరిగేవాడు. ఈ విషయాన్ని కొడుకులు, భార్య ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకుండా అలాగనే చేసేవాడు. అప్పు చేసినవాళ్లు ప్రతిరోజూ ఇంటికి వచ్చి పైసలు ఇవ్వాలని గొడవ పెట్టుకొని వెళ్లేవారు. ఆయన పేరు మీద ఉన్న పొలాన్ని కొడుకుల పేరుమీద చేయాలని, ఎన్నోసార్లు చెప్పిన చేయడం లేదు. విషయాన్ని విసుగొచ్చిన కొడుకు శుక్రవారం రాత్రి మఠంలో నిదురస్తుండగా చిన్న కొడుకు నాగేష్ ఇంట్లోనే ఉన్న గొడ్డలితో తీసుకెళ్లి తలకు బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామస్తులు స్థానిక పోలీస్‌స్టేషన్‌ఇవ్వడంతో పోలీస్ సిబ్బందితోపాటు సీఐ చంద్రశేఖర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి శవాన్ని పోస్టుమార్టంకోసం గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. భార్య గోవిందమ్మ ఫిర్యాదుమేరకు ఎస్సై పవన్ కుమార్ కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సీసీరోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ - అయిజ

అయిజ పురపాలక సంఘం పరిధిలో పదోవార్డు దుర్గనగర్‌లో శనివారం సీసీరోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న, వైస్ చైర్మన్ మాల నర్సింహులు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. దుర్గనగర్ ఏరియాలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఇవ్వడంతో గుంతలు ఏర్పడిరోడ్డు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారని, సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. అలాగే సీసీరోడ్డు నిర్మాణపనులను నాణ్యతతో త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, కౌన్సిలర్ శ్రీరాములు, బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ మైబుపాషా, నాయకులు ఖాజామొయినుద్దీన్, చాకలి హుసేన్, వెంకటేష్, మురళి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేల స్థావరాలపై పోలీసుల దాడులు

- పలువురిపై కేసు నమోదు

నవ తెలంగాణ-నర్వ

మండలంలోని లంకాల గ్రామ శివారులో నిర్వహిస్తున్న కోడిపందేల స్థావరాలపై పోలీసులు శనివారం సాయంత్రం దాడి చేశారు. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం.. లంకాల శివారులో కోడిపందేలు జరుగుతున్నాయని పక్కాసమాచారం రావడంతో పోలీసులు ఎస్సై విక్రమ్ పోలీసులతో అక్కడికి వెళ్లి దాడులు నిర్వహించారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనుంచి రెండు పందెం కోళ్లను, 8 బైకులను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈదాడుల్లో ఎస్సైతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పాపన్న మాణిక్ రెడ్డిని గెలిపించుకుందాం

నవతెలంగాణ- కొల్లాపూర్

హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి పాపన్న మాణిక్‌రెడ్డిని ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు జి శివుడు, ఎండీ రబ్బానిపాష అన్నారు. శనివారం మండలంలోని వివిధపాఠశాలలు సందర్శించి ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాణిక్‌రెడ్డి 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు, పాఠశాల విద్యారంగం, ఉన్నత విద్యా రంగంలో ఉన్న వివిధ సమస్యలపరిష్కారంకోసం నిజాయితీగా, నిబద్ధతగా పనిచేస్తూ వివిధపోరాటాల్లో భాగస్వాములైన ఉపాధ్యాయ ఉద్యమనాయకుడు పాపన్నగారి మాణిక్‌రెడ్డి అని అన్నారు. ఉపాధ్యాయులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఉపాధ్యాయులదేనని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.శంకర్, చంద్ర శేఖర్, జిల్లా నాయకులు మొహమ్మద్, మధు, దాసు, వేణుమాధవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

నవతెలంగాణ- బిజినేపల్లి

చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని రావేఫ్ విద్యార్థినులు అన్నారు. శనివారం ప్రపంచ చిరుధాన్యాల దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని ఖానాపూర్‌లో రావేప్ విద్యార్థినులు ప్రజలకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాలైన పెసర్లు, కందులు, రాగులు, జొన్నలు, కొర్రలు వంటి చిరుధాన్యాల ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా శరీరంలో చెడు కొలెస్ట్రాలను తగ్గించుకోవచ్చని అన్నారు. గుండెకు సంబంధించిన వ్యాధులు రాకుండా ఉంచుకోవచ్చని అదేవిధంగా శ్వాసకోసం సంబంధిత వ్యాధులు దరిచేరనీయకుండా చేస్తాయని తెలిపారు. రక్తపోటు తగ్గించు కోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలపై దృష్టిపెట్టి పండించడం తోపాటు చిరుధాన్యాలను అధికంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు శిరీష, అనూష, శివాని, రామాంజలి, రుచిత, మౌనిక, భూమిక, సాయి ప్రసన్న, రమాదేవి తదితరులు ఉన్నారు.



విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

కోర్టు విధులను సంబంధిత పోలీస్ అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని డీసీఆర్బీ డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పేట ఎస్పీ కార్యాలయంలోని ట్రెనింగ్ హాల్లో జిల్లాలోని కోర్టు విధులు నిర్వహించే పోలీసు అధికారులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. నిందితులకు శిక్షలు పడేవిధంగా సాక్షాలను కోర్టులో ప్రవేశపెట్టాలన్నారు. విచారణలో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోర్టు అధికారులతో సంబంధం ఏర్పరచుకుని కేసులు త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు నిందితులకు శిక్షలు పడితే పోలీస్ వ్యవస్థ పై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఐటి కోర్ ఎస్ఐ సునీత, ఐటికోర్ టీం శ్రీనివాసులు, ఆంజనేయులు, డీసీఆర్బీ నవనీత, అన్ని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.



బీజేపీని ఓడించే పార్టీకే సీపీఎం మద్దతు

- బీఆర్ఎస్‌తో పొత్తుతోపాటు పోరాటాలు కొనసాగుతాయి
- పార్లమెంట్, తెలంగాణ అసెంబ్లీలోను సీట్లు వచ్చే విధంగా కృషి చేయాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ -ధరూర్/గట్టు/అలంపూర్

బీజేపీని ఓడించగలిగే పార్టీకే సీపీఎం మద్దతు ఉంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని అక్షయ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం బీజేపీని ఓడించగలిగే శక్తి ప్రస్తుతం బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని అన్నారు. మునుగోడులో జరిగిన ఉపఎన్నికల్లో బీజేపీ గెలుపును కమ్యూనిస్టులుగా ఆపగలిగామని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడంతోపాటు బీఆర్ఎస్ అమలు చేసే ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు నిరంతరం కొనసా గుతాయని, గడచిన కాలంలో పోడుభూములు, ధరణి సమస్యలు, కార్మిక సమస్యలపై వివిధ పోరాటాలు నిర్వహించామని భవిష్యత్‌లో కూడా ఈ పోరాటాలు కొనసాగుతాయ న్నారు. దేశంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోందని, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు బండిసంజయ్ ప్రజా సమస్యలపై కాకుండా గుళ్ళ, గోపురాల గురించి మాట్లాడుతూ.. మతాల మధ్య వివాదాలు సృష్టించే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాలపై ఈడీ సంస్థతో దాడులు చేయిస్తున్న కేంద్రం ఆదాని ఆస్తులపై ఎందుకు విచారణ జరపడం లేదని, ఆదాని అక్రమాలపై పార్లమెంట్లో ఎందుకు చర్చ జరగడం లేదని ప్రశ్నించారు. రానున్న కాలంలో కేంద్రంలోను, రాష్ట్రంలోనూ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలంటే పార్లమెంటు, తెలంగాణ అసెంబ్లీలో కమ్యూనిస్టుల ప్రాతినిథ్యం ఉండాలని అందుకు సీపీఎం కార్యకర్తలంతా ప్రజా ఉద్యమాలు బలంగా నిర్వహించి సమస్యలపై ప్రజలను కలుపుకొని పో రాటాలు చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టుల గురించి పెండింగ్ లిఫ్టుల గురించి నిర్వాసితుల సమస్యల గురించి అలంపూర్ వరద బాధితుల ఇళ్ల స్థలాల గురించి పప్పు శనగ కొనుగోలు కేంద్రాల గురించి తదితర స్థానిక సమస్యల పై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమ స్యలపై స్థానిక పార్టీ కార్యకర్తలు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు చిన్నోనిపల్లి రిజర్వాయర్ నిర్వాసితులు నిర్వహిస్తున్న పోరాట శిబిరం వద్దకు వెళ్లి వారికి మద్దతు తెలిపి మాట్లాడారు.. ప్రభుత్వం రైతులకు ఉపయోగం లేని ప్రాజెక్టులు నిర్మించడం వల్ల ప్రజాధనం వృధాఅవడమే తప్ప ఎలాంటి ప్రయో జనం ఉండదని చిన్నోనిపల్లి రిజర్వాయర్ కూడా ఈ ప్రాంత రైతులకు ఉపయోగం లేదని ఒక ఎకరా కూడా ఆయకట్టు లేనప్పుడు ప్రాజెక్టు నిర్మాణం ఎందుకు చేశారని రైతులు కోరుతున్నట్టు 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతుల భూములు తిరిగి వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు సీపీఎం పార్టీగా ముఖ్య మంత్రికి లేఖ రాయడంతో పాటు ప్రత్యక్షంగా కలిసి మాట్లాడుతామని పోరాడుతున్న రైతులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా వీఆర్ఏలకు అందరికీ పే స్కేల్ ఇచ్చే విధంగా అర్హులకు అందరికీ ప్రమోషన్స్ 55 సంవత్సరాలు దాటిన వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు కల్పించేవిధంగా జోక్యం కలిగించుకొని గౌరవ ముఖ్య మంత్రితో మాట్లాడి మాకు న్యాయం చేయగలరని తమ్మినేని వీరభద్రం గారిని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ 2020 సంవత్సరం అదేవిధంగా 2022 సంవత్సరం మార్చి 15న అసెంబ్లీ సాక్షిగా అదేవిధంగా 2017 ఫిబ్రవరి 24న ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ, సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు వీవీ నరసింహ, జి రాజు, ఏ పరంజ్యోతి, సి మద్దిలేటి, జీకే ఈదన్న, నర్మదా, రేపల్లె దేవదాసు, రాములు, ఆంజనేయులు, ఈశ్వర్, గంగన్న ప్రభుదాసుతోపాటు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

మార్చి చివరి నాటికీ నిర్మాణపనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ - ధరూర్

మన ఊరు- మన బడి కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సబ్ సెంటర్ల నిర్మాణ పనులను మార్చి చివరి నాటికీ పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం కల్లెక్టరేట్‌లో పంచాయత రాజ్ డీఈలు, ఏఈలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు మనఊరు- మనబడి ద్వారా సూచించిన పనులను త్వరితగతిన చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఉపాధిహామీ పథకం కింద 161 పాఠశాలలో టాయిలెట్లు, కిచెన్‌షెడ్, కాంపౌండ్ వాల్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన 24 పాఠశాలలకుగాను మూడు ప్రారంభిచుకున్నామని, ఇంకా 5పాఠశాలలు ప్రారంబానికి సిధంగా ఉన్నాయని, మిగిలిన వాటిలో పనులు పూర్తి చేయాలని, మనఊరు-మనబడి కింద జిల్లాలో ఎంపికైనా పాఠశాలలలో మరుగుదొడ్ల నిర్మాణం, అదనపుగదులు, తాగు నీరు, ఎలక్ట్రిసిటీ, కాంపౌండ్‌వాల్, కలరింగ్ పనులుఅన్నింటిని పూర్తిచేసి ప్రారంభాని సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాలలలో మొక్కలు నాటించాలని, పెయింటింగ్, పాత్‌వే పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. స్కూల్ వారిగా పనులు పూర్తిచేసి ఆన్లైన్ రికార్డు నమోదు చేయాలన్నారు. మండలం వారీగా పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పల్లె దావఖాన నిర్మాణ పనులు, సబ్ సెంటర్ వారిగానిర్మాణము పనులు పూర్తి చేయాలనీ, ఇసుక సమస్య లేకుండా చూడాలని, కూలీల సమీకరణ ఉండాలని, నర్సరీలలో మొక్కలకు నీళ్ల పెట్టడం చేస్తునారా లేదా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఆధార్ నమోదులో పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయించాలని అధికా రులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ శశికళ, అసిస్టెంట్ డీఆర్‌డీఏ నాగేంద్రం, పంచాయతీరాజ్ ఇన్‌చార్జి ఈఈ ఆంజనేయులు, డీఈ సలీం, ఏఈలు, సంబందిత అధికారులు తదితరులు ఉన్నారు.



అవగాహన అభ్యాసమే కీలకం

నవతెలంగాణ- ధరూర్

విద్యార్థుల్లో అవగాహన అభ్యాసమే కీలక పాత్ర పోషిస్తాయని ప్రధానో పాధ్యాయులు నరేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల రేవులపల్లిలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు రాబోవు వార్షిక పరీక్షలను స్వేచ్ఛగా భయాందోళన లేకుండా ఒత్తిడికి గురి కాకుండా రాయాలంటే తల్లిదండ్రులు వారికి సహకరించాలని, ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. మారిన ప్రశ్నా పత్రాన్ని అవగాహన చేసుకొనుటకు గాను వారాంతపు పరీక్షలు రివిజన్ టెస్టులు, ప్రీ ఫైనల్ పరీక్షలను సద్వినియోగపరచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. మార్చి 18న మళ్లీ పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఉంటుందని అందుకు అందరూ హాజరు కావాలన్నారు. తల్లిదండ్రుల సమావేశానంతరం నో బ్యాగ్ డే సందర్భంగా పాఠశాలలో పలు సాంస్కృతిక అంశాలను నిర్వహించి ఘనంగా బాలల సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రమేష్, వైస్ చైర్మన్ జయమ్మ, ఉపాధ్యాయులు విష్ణు, తిమ్మారెడ్డి, మల్లప్ప, గోపి, సుజాత, సురేష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల స్పందనకు వందనం

నవతెలంగాణ-నర్వ

గత ఆరు నెలలుగా విద్యార్థులు,ప్రజలు, పడుతున్న కష్టాలకు నేడు పులిస్టాఫ్ పడింది. స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాల నేతలు చేసిన కొరవకు,ఆర్టీసీ అధికారుల స్పందనకు నర్వ మండల కేంద్రంతో పాటు రాయికోడ్, పాతర్చెడ్,యాంకీ,నాగిరెడ్డి పల్లి, నాగల్ కడ్మూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి బస్సు సౌకర్యానికి నోచుకోని గ్రామాలకు శనివారం నుంచి సర్వీసులు ప్రారంభమయ్యాయి. బస్సు సౌకర్యం కల్పించడం పట్ల ప్రజాప్రతినిధులకు, డిపో మేనేజర్‌కు, గ్రామస్తులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

పప్పు శనగ కొనుగోలుకు రైతులు సహకరించాలి



నాణ్యత పరిశీలిస్తున్న సీఈవో

నవతెలంగాణ- అలంపూర్

పప్పు శనగ కొనుగోలు రైతులు తమకు సహకరించాలని అలంపూర్ పిఎసిఎస్ సీఈవో కేశవరెడ్డి రైతులను కోరారు. శనివారం అలంపూర్ మార్కెట్ యార్డుకు వచ్చిన పప్పుశనగ నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో పప్పు శనగలను కొను గోలు చేస్తోందని, క్వింటాలుకు మద్దతు ధర 5 వేల 335 రూపా యలు ఇస్తోం దని, ఎకరాకు 6 క్వింటాల 20 కేజీల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. పప్పుశనగ సాగుచేసిన రైతులు పంటను విక్రయిం చేందుకు గాను వ్యవసాయ అధికారులతో పంట సాగు ధ్రువీకరణ పత్రము, బ్యాం కు ఖాతా బు క్కు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను తీసుకురావాలని తెలి పారు. పిఎస్ఎస్ అధికారులకు టోకన్లో కేటాయించిన తారీఖున మాత్రమే మార్కెట్ తీసు కురావాలని, అంతకుముందుగా వస్త కొనుగోలు చేయుటలో ఆలస్యం జరిగి రైతు లు ఇబ్బంది పడతారని వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు జీకే ఈదన్న, వేమారెడ్డి, చాణిక్య, శంకర్, రామకృష్ణ, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలి

- డీఈవో లియాకత్

నవ తెలంగాణ- ఊట్కూర్

ఫౌండేషనల్ లిటరసి న్యూ మారసి ప్రకారం బోధిస్తూ విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషిచేయాలని జిల్లా విద్యాధికారి లియాకత్ అలీ అన్నారు. శనివారం మండలపరిధిలోని మల్లేపల్లిలో యూపీఎస్ పాఠశాలను డీఈవో, అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్‌లు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్నా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో విద్యార్థులతల్లిదండ్రులతో వారి విద్యార్థుల విద్యాప్రగతిని అడిగి తెలుసుకుంటూ, విద్యార్థులలో సామర్థ్యాలను వారి తల్లిదండ్రుల ముందే పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. రెండోతరగతి విద్యార్థిని జె.భాగ్యశ్రీ ఇంగ్లిష్ బాగా చదవడం చూసివిద్యార్థిని ప్రత్యేకంగా అభినందించడంతోపాటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను మెచ్చుకున్నారు. మనఊరు - మనబడి పనులను తొందరగా పూర్తిచేసి త్వరగా పాఠశాల ప్రారంభోత్సవానికి సిద్ధంచేయాలన్నారు. అదేవిధంగా మండలంలోని గుడెబల్లూర్‌ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈవో శనివారం సందర్శించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రీ ఫైనల్ పరీక్షల గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పదిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎమ్ఓ విద్యాసాగర్, జిహెచ్ఎం రాజేశ్వర్, ఉపాధ్యాయులు, సిఆర్పిలు ఉన్నారు. అదేవిధంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య వారధి అని నిల్‌గుర్తి పాఠశాల హెచ్ఎం లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం రాష్ట్రవిద్యా శాఖఆదేశానుసారం మండల పరిధిలోని నిడుగుర్తి ఎంపీయూపీఎస్ పాఠశాలలో ప్రతి మూడోశనివారం నిర్వహిస్తున్న పేరెంట్, టీచర్స్‌మీటింగ్ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వారిని ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపాధ్యాయులు, తలిదండ్రుల మధ్య సరైన సత్సంబంధాలు ఉన్నప్పుడే విద్యార్థులులో ఆశించిన సామ ర్థ్యాలు సాధించగలమని పాఠశాలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రెండు కళ్ల లాంటివారని అన్నారు. మన ఊరు - మనబడి కార్యక్రమం ద్వారా మన పాఠశాల సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. మనబడి మొదటిదశలోనే ఎంపిక కావడం మన గ్రామానికి శుభసూచకమని అన్నారు. తల్లిదండ్రుల సలహాలు సూచనలు తూచ తప్పకుండా పాటించి మన విద్యార్థులు అన్ని రకాలుగా సంపూర్ణ అభివృద్ధికి తమ శక్తి మేర కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు నర్సింగప్ప, పాఠశాల యాజమాన్య కమిటీచైర్మన్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు కృష్ణ, వసుంధర, స్రవంతి, అహ్మద్, గ్రామపెద్దలు కతలప్ప, ఆంజనేయులు, ఆశప్ప, ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఎస్పీ



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

రహదారులపై ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు జిల్లా రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేయాలని మల్టీ జోన్ ఐజిపి షానవాజ్ ఖాసీం ఎస్పీలను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రమాదాలు ఆగడం లేదన్నారు. జిల్లాలో ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎస్పీలకు సూచించారు. జిల్లాలో 56 కిలోమీటర్ల పొడవు అంతరాష్ట్ర రహదారి ఉందని, ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ జోన్స్ గుర్తించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. వాహనాల వేగం నియంత్రించేందుకు స్పీడ్ గన్స్ అమర్చినట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకు న్నామన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసు నమోదు

నవ తెలంగాణ- ఊట్కూర్



ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను ట్రాక్టర్లలో తీసుకుని వెళుతుం డగా పోలీసులు పట్టుకొని కేసునమోదు చేసిన సంఘటన మండలంలోని కొత్తపల్లిశివారులో చోటుచేసుకుంది. ఇన్చార్జి ఎస్సై అఫ్జల్ తెలిపిన వివరాలు.. ఉట్కూర్ స్టేషన్‌కి చెందిన పోలీసులు విధులు నిర్వహణలో భాగంగా కొత్తపల్లిలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా శనివారం మధ్యాహ్నం కొత్తపల్లి శివారులో ఉండగా కొత్తపల్లివైపు ఒక ట్రాక్టర్ రాగా వాటిని ఆపి చూడగా ట్రాక్టర్‌లో ఇసుక ఉంది. ఇసుక అనుమతులు ఉన్నాయా అని ట్రాక్టర్ డ్రైవర్‌కు ఆరాతీయగా ట్రా క్టర్ డ్రైవర్ పారిపోయరన్నారు. అక్కడి నుంచి ఇసుక ట్రాక్టర్లు పోలీస్‌స్టేషన్‌కి తరలించినట్లు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను రవాణాచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని వల్లంపల్లిలో శనివారం సీసీరోడ్డు నిర్మాణ పనులను బీ ఆర్ఎస్‌నాయకులు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మె ల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామంలో దశలవారీగా అభివృద్ధి పనులు కొనసాగించడం జరుగుతుందన్నారు గ్రామ అభివృద్ధికోసం తమ వంతుకృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డుమెంబర్లుతోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే ధరణిని తొలగిస్తాం

- మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి

నవతెలంగాణ- కోడేరు

బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని తొలగించి రైతుల ఇబ్బందులను తీరుస్తామని మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి మండలంలో నిర్వహించిన ప్రజా గోస కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు దఫాలుగా రైతులను, ప్రజలను నట్టేట ముంచిందన్నారు. కరోనా కష్టకాలంలో సైతం బీజేపీ ప్రభుత్వం ప్రజలకు కరోనా టీకాను అందించేందుకు అహర్నిశలు కృషి చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి తొలగించి రైతుల కష్టాలను తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఇన్చార్జ్ ఎల్లేని సుధాకర్‌రావు, మండల అధ్యక్షుడు ఎం పుల్లన్న, అశ్వద్ధామ, బాల పీరు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల అరెస్ట్...

ఎమ్మార్పీఎస్ నాయకులు ఏబీసీ వర్గీకరణ చేపట్టాలంటూ మాజీ ఎంపీ జితేందర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వబోతుండగా పోలీసులు అడ్డుకొని బుగ్గ స్వామి, శివను, వెంకటేశును పోలీస్ స్టేషన్ కు తరలించారు.

విద్యార్థులే.. ఉపాధ్యాయులైన వేళ..

నవతెలంగాణ- మక్తల్

మండలంలోని దాసరిదొడ్డిలో శనివారం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటివారికీ పాఠాలను చక్కగా బోధించారు. ప్రధానోపాధ్యాయు లుగా తిరుమలేష్, జిల్లా కలెక్టర్గా నరేష్, జిల్లా విద్యాధికారిగా శివకుమార్, మండల విద్యాధికారిగా వెంకటేష్ ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యా ర్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్షుడు పటేల్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రాణేశ ఆచారి, ఉపాధ్యాయ బృందం రవీందర్‌రెడ్డి, మారుతి, వరుణ్‌కుమార్, రామ్‌కిరణ్ పాల్గొన్నారు.

